Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

మంగళవారం, జూన్ 10, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD



## ప్రభుత్వానికి 11 ఏళ్లు

### ప్రధాని మోదీ సంచలన ట్వీట్

న్యూఢిల్లీ, జూన్ 9 : ప్రధాని నరేంద్ర మోదీ 3.0 ప్రభుత్వానికి నేటితో ఏడాది పూర్తయ్యింది. గత ఏడాది జూన్ 9న మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారం చేశారు. మోదీ ప్రభుత్వానికి 11 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 'వికసిత్ భారత్‌కా అమృత్ కాల్' అనే కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తోంది. ప్రధానిగా 11 ఏళ్ల పాలనపై నరేంద్ర మోదీ సోమవారం ఎక్స్ వేదికగా పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. సుపరిపాలన, అభివృద్ధిపై


(మిగతా 2వ పేజీలో)

# కాళేశ్వరం కమిషన్‌కు ఆన్సర్లే కాదు, ఆధారాలు ఇచ్చా

హైదరాబాద్, జూన్ 9 ఉమ్మిడి హెట్టి నుండి మేడిగడ్డకు బ్యారేజ్ మార్చడం దగ్గరి నుంచి కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పాను, ఆధారాలతో సమాధానాలను కాళేశ్వరం కమిషన్ చైర్మన్‌కు అందించానని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కమిషన్ విచారణకు హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని, రాజకీయాలు ఏమైనా ఉంటే రేపు మాట్లాడుతామన్నారు. అదే సమయంలో అన్ని నిజాలే చెప్పానని విచారణలో అడిగిన ప్రశ్నలు, సమాధానాలను హరీష్ రావు బి ఆర్ కే భవన్ మీడియా పాయింట్ వద్ద వివరించారు. కాళేశ్వరంపై దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టుకు అనుబంధ ప్రాజెక్టులు చేపట్టిన విషయాన్ని, సీఎం రేవంత్ రెడ్డి చేసిన గంధమల్ల ప్రాజెక్టు శంకుస్థాపన గురించి సైతం ప్రస్తావించారు.

**1. తమ్మిడి హెట్టి నుండి మేడిగడ్డకు బ్యారేజ్ ను ఎందుకు మార్చారు అనేదానిపై చాలాసేపు డిస్కషన్.**

దానికి నేను కొత్తగా ఏర్పడిన తెలంగాణ ప్రభుత్వం తమ్మిడి హట్టి దగ్గరే ప్రాజెక్టు కట్టడానికి అన్ని రకాల ప్రయత్నం చేసాము. ఇరిగేషన్ మంత్రిగా రివ్యూ చేసినప్పుడు ప్రాణహిత ప్రాజెక్టు 7 ప్యాకేజీలు 27 భాగాలుగా టెండర్లను పిలిచింది గత కాంగ్రెస్ ప్రభుత్వం. తల పనులు స్టార్ట్ చేయకుండా తోక పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తవ్వింది. మహారాష్ట్ర కాంగ్రెస్ ఇరిగేషన్ మంత్రి హసన్ ముష్రఫ్ ని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన నెలకే వెళ్లి కలిసింది. తమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతి ఇవ్వండని అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రి హసన్ ముష్రఫ్ ను కోరాం. ఇరిగేషన్ మంత్రిగా ఉన్నటువంటి హసన్ ముష్రఫ్.. చాలా రోజులుగా ముంపు



గ్రామాల ప్రజలు మా ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో మేము ప్రాజెక్టు 152 మీటర్ల ఎత్తులో నిర్మాణానికి ఒప్పుకోమని తేల్చి చెప్పారు. ఇదే విషయాన్ని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చౌహాన్ అప్పటి ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డికి ఈ ప్రాజెక్టు 152 మీటర్ల ఎత్తులో నిర్మించడానికి ఒప్పుకోమని తేల్చి చెప్పారని చెప్పినట్లు గుర్తుచేశారు. ఈ విషయాన్ని కూడా కమిషన్ దృష్టికి తీసుకు వెళ్ళాము. మహారాష్ట్ర, తెలంగాణ మధ్య తమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి ఐదారు మీటింగ్లు జరిగాయి. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి బీజేపీ ప్రభుత్వం వచ్చినాక నీటిపారుదల మంత్రిని కలిసి మళ్లీ తమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణానికి సహకరించాలని, తెలంగాణకు నీటి అవసరం ఉందని కోరడం జరిగింది. స్వయంగా కేసీఆర్ మహారాష్ట్ర వచ్చి అప్పటి గవర్నర్ విద్యాసాగర్ సమక్షంలో బిజెపి ముఖ్యమంత్రి ఫడ్నవీస్ ని కలిశారు. అనేక విధాలుగా మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ని కెసిఆర్ విజ్ఞప్తి చేశారు. ఏడేండ్లు మాకంటే ముందు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బిజెపి పార్టీ తరఫున ఈ ప్రాజెక్టు నిర్మాణానికి వ్యతిరేకిస్తూ అనేక పోరాటాలు చేసింది తానేనని ఇప్పుడు ఆ ప్రాజెక్టుకు పర్మిషన్ ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వలేమని పడ్నవీస్ తేల్చి చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్, మహారాష్ట్రలో కాంగ్రెస్, ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ 7 సంవత్సరాలు అధికారంలో ఉంటే ఒక్క అనుమతి కూడా సాధించలేదు. ఒక్క అంతర్రాష్ట్ర ఒప్పందం చేసుకోలేదు. ఒక గుంట భూమిని కూడా సేకరించలేదు. తమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. తెలంగాణ ప్రాంతం నుంచి మంత్రులుగా ఉన్న కోమటిరెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి పట్టించుకోలేదు. సెంట్రల్ వాటర్ కమిషన్ తమ్మిడి హట్టి వద్ద నీటి లభ్యత లేదు అని ప్రాజెక్టు నిర్మాణానికి ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖ రాసింది. అదేవిధంగా CWC తమ్మిడిహట్టి ప్రాజెక్టులో ప్రతిపాదించిన రిజర్వాయర్ల సామర్థ్యం కూడా సరిపోదని సామర్థ్యానికి సరిపోయే రిజర్వాయర్లను పెంచుకోవాలని ఉత్తరం రాసింది. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వ సంస్థ వ్యాప్కోస్ ని బ్యారేజ్ నిర్మాణ స్థల ఎంపిక చేయాలని కేసీఆర్ కోరారు.కేంద్ర సంస్థ వాప్కోస్ లాడార్ సర్వే చేసి, ఎగ్జామిన్ చేసి మేడిగడ్డ వద్ద నీటి లభ్యత ఉంది అక్కడ ప్రాజెక్టు నిర్మాణం చేసుకోవచ్చని తెలిపింది. వాప్కోస్, సెంట్రల్ వాటర్ కమిషన్, ఇంజనీర్ల సూచన మేరకు మేడిగడ్డ వద్ద ప్రాజెక్ట్ నిర్మాణం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడేండ్లుగా పొరుగు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించలేదు. అదేవిధంగా

(మిగతా 2వ పేజీలో)



## ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన డిప్యూటీ సీఎం బట్టి, మంత్రి పొన్నం, శాసన మండలి చైర్మన్ గుత్తా

సూర్యాపేట : ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభం అనంతరం బస్సులో ప్రయాణం చేసిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్, ఎమ్మెల్యేలు పద్మావతి రెడ్డి, మందుల శామ్యూల్,టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, వ్యవసాయ కమిషన్ సభ్యులు వెంకన్న, ఇతర ముఖ్య నేతలు అధికారులు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. చుట్టు ముట్టు సూర్యాపేట నట్ట నడుమ నల్లగొండ అని సూర్యాపేట కు ఉన్న ఖ్యాతిని గుర్తించి సూర్యాపేట కు 79 ఎలక్ట్రిక్ బస్సులు కేటాయించడం జరిగింది. 45 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించుకోవడం జరుగుతుంది రాబోయే కాలంలో మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజల సౌకర్యాలు దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం,ఆర్టీసీ సంస్థ పరిరక్షణ మూడు నినాదాలతో ముందుకు పోతుంది. గతంలో నష్టాలబాట పట్టి గత 10 సంవత్సరాల్లో ఒక్క బస్సు కొనుగోలు చేయక, ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయని పరిస్థితి ఉండేది, ఇప్పుడు వేలాది నూతన బస్సుల కొనుగోలు వేలాది ఉద్యోగాల నియామకాలు చేపడుతున్నామని అక్క చెల్లెళ్ల ఆశీర్వాదం ప్రభుత్వ నిర్ణయం మహా లక్ష్మి పథకం ద్వారానే సాధ్యం అవుతుంది. ఇప్పటి వరకు 182 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ లో ఉచితంగా ప్రయాణం చేశారు దాదాపు 6200 కోట్ల రూపాయలు వాళ్ళు అదా

(మిగతా 2వ పేజీలో)

# సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు



హైదరాబాద్, జూన్ 9 : సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టయ్యారు. అమరావతి మహిళలను కించపరిచిన కేసులో హైదరాబాద్ జర్నలిస్టు కాలనీలోని ఆయన నివాసానికి వెళ్లిన ఏపీ పోలీసులు సాక్షి టీవీ యాంకర్ కొమ్మినేనిని అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ నుంచి ఆయనను ఏపీకి తరలిస్తున్నారు. కొమ్మినేనిపై తుళ్లూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.ఓ టీవీ ఛానెల్‌లో డిబేట్ సందర్భంగా రాజధాని ప్రాంతంపై, అమరావతి మహిళలపై అసభ్య వ్యాఖ్యలు చేశారని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. దళిత మహిళలను అవమానించారన్న ఫిర్యాదుతో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఇతర సెక్షన్ల కింద తాడికొండ పోలీసులు కేసు నమోదు చేశారు. సాక్షి టీవీపై సైతం కేసు నమోదు అయింది. మహిళలపై అనుచిత వ్యాఖల చేసిన కేసులో కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాస్, సాక్షి యాజమాన్యంపై ఎఫ్ఐఆర్ నమోదు అయింది. 79, 196(1), 353(2), 299, 356(2), 61(1)%BNS, 67 ITA-2008, 3(1)(U), SC, ST POA Act సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు పోలీసులు.ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఎలా అరెస్ట్ చేస్తారని తనను అరెస్ట్ చేయడానికి వచ్చిన పోలీసులను కొమ్మినేని శ్రీనివాసరావు ప్రశ్నించారు. ఎలాంటి సెర్చ్ వారెంట్ ఎందుకు వచ్చారని సైతం పోలీసులను గట్టిగా అడిగారు. మీపై ఎఫ్ఐఆర్ నమోదు అయింది, కేసు దర్యాప్తులో భాగంగా అరెస్ట్ చేసినట్టు పోలీసులు ఆయనకు తెలిపారు. తనను ఏ కేసులో అరెస్ట్ చేస్తున్నారని ప్రశ్నించినా పోలీసులు తనకు సమాధానం చెప్పలేదని వాపోయారు. ఎఫ్ఆర్ కాపీని చూపించిన వెంటనే

(మిగతా 2వ పేజీలో)

# పెరుగుతున్న కరోనా కేసులు




న్యూఢిల్లీ, జూన్ 9 : దేశంలో మరోసారి అడుగుపెట్టిన కరోనా రక్కసి.. అంతకంతకూ విజృంభిస్తోంది. పదులు, వందలుగా ఉన్న కేసులు ఇప్పుడు వేలకువేలుగా పెరిగిపోవడం చూస్తుంటే మళ్లీ పాతరోజులొస్తాయా అన్న భయాందోళన వ్యక్తమవుతోంది. కొన్ని రోజుల్లోనే మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 6 వేలు క్రాస్ అయింది.. భారతదేశంలో ఆదివారం నాటికి యాక్టివ్ కోవిడ్-19 కేసుల సంఖ్య 6000 మార్కును దాటింది.. ప్రస్తుతం దేశంలో 6491 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. గత 24 గంటల్లో 358 కొత్త కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. గత 24 గంటల్లో ఎలాంటి మరణాలు నమోదుకాలేదు.. ఆదివారం మాత్రం ఆరు మరణాలు నమోదయ్యాయి.కేరళలో 144 కొత్త కేసులు నమోదయ్యాయి.. గుజరాత్, పశ్చిమ బెంగాల్ వరుసగా 105, 71 కేసులతో ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. జనవరి 1, 2025 నుండి దేశంలో ఇప్పటివరకు కోవిడ్-19 కారణంగా మొత్తం 65 మరణాలు సంభవించాయి. గత 24 గంటల్లో 753 మంది కోవిడ్-19 నుంచి కోలుకున్నారు. కేరళ, ఢిల్లీ, గుజరాత్, బెంగాల్, కర్నాటకలో కొవిడ్ కేసులు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఇప్పటివరకు 6861 మంది డిశ్చార్జ్ అయ్యారు. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్‌లో ఇచ్చిన గణాంకాల ప్రకారం.. కేరళ 1957, గుజరాత్‌లో మొత్తం 980, ఢిల్లీ 728, ఆంధ్రప్రదేశ్ 85, తెలంగాణ 9 లో కరోనా కేసులు ఉన్నాయి. ఇదిలాఉంటే.. గుజరాత్ లోని అహ్మదాబాద్‌లో 16 ఏళ్ల బాలిక కరోనాతో మరణించింది. రెమ్‌డెసివిర్, టోసిలిజుమాబ్ ఇచ్చిన తర్వాత కూడా ప్రాణాలు దక్కలేదు.. ఆ బాలిక జూన్ 4 నుండి సోలా ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. కరోనాతో చాలా కాలంగా

(మిగతా 2వ పేజీలో)

# భూభారతి మాకు ఎన్నికల రెఫరెండమే!

### ఈ చట్టం దేశానికే రోల్ మోడల్

### రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి వెల్లడి

### సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి తీరుతాం: మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి



మిర్యాలగూడ: భూభారతి చట్టం దేశానికే రోల్ మోడల్ అని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఆయన మంజూరు పత్రాలు అందజేశారు. భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో భూభారతి చట్టం కాంగ్రెస్ పార్టీకి రెఫరెండం లాంటిదని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో 22 మండలాల్లో 22 రెవెన్యూ గ్రామాలను పైలట్ ప్రాజెక్టుగా తీసుకొని భూ సమస్యలు పరిష్కరించామని చెప్పారు. రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరిస్తున్న దరఖాస్తులను ఆగస్టు 15 లోపు పరిష్కరిస్తామని తెలిపారు. గత ప్రభుత్వంలో ధరణి ద్వారా వచ్చిన 9.26 లక్షల దరఖాస్తులను కూడా పరిష్కరిస్తామని చెప్పారు. 6 వేల మంది సర్వేయర్లను, 10,956 మంది వీఆర్వో, వీఆర్ఏలను త్వరలోనే నియమిస్తామని వెల్లడించారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులను వేగవంతంగా పూర్తి చేస్తామని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తకుమార్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే
జనహితం-మనహితం

మంగళవారం,
జూన్ 10, 2025

# కాళేశ్వరం కమిషన్‌కు ఆన్సర్లే కాదు, ఆధారాలు ఇచ్చా



మహారాష్ట్రలో ముంపుకు గురవుతున్న చోట చాప్రాల్ వైల్డ్ లైఫ్ ఉంది. వైల్డ్ లైఫ్ అనుమతులు లభించాలంటే కనీసం 10 సంవత్సరాలు సుప్రీంకోర్టులో కొట్లాడాల్సి వస్తుంది. నీళ్లు లేనిచోట కాంగ్రెస్ ప్రాజెక్ట్ ప్రతిపాదిస్తే నీళ్లు ఉన్నచోట ప్రాజెక్టును బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిపాదించడం జరిగింది. అన్ని రకాల ఆధారాలు మహారాష్ట్ర ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి రాసిన ఉత్తరాలు, జీవోలు అన్నీ కమిషన్కు సమర్పించాం.

**2. కాళేశ్వరం కార్పొరేషన్ కి అనుమతి ఉందా**

కాళేశ్వరం కమిషన్కు స్పష్టంగా అనుమతి ఉన్న విషయాన్ని అన్ని ఆధారాలతో సమర్పించడం జరిగింది.

**3. అన్నారం, సుందిళ్ల బ్యారేజీ లోకేషన్ మార్పుల గురించి అడిగారు.**

అది పూర్తిగా టెక్నికల్ నిర్ణయం. ఇంజనీర్ల డీటెయిల్ సర్వే ఆధారంగా బ్యారేజ్ లొకేషన్ మారింది. ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వాళ్ళు తీసుకునే నిర్ణయమని చెప్పాను.

దేశంలో ఇలా అనేక ప్రాజెక్టుల నిర్మాణ విషయంలో జరుగుతుంది వాటికి సంబంధించిన ఆధారాలు కూడా కమిషన్ కి సమర్పించడం జరిగింది.

**4. ఈ ప్రాజెక్టులో రిజర్వాయర్లకు కెపాసిటీ ఎంత..**

141 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్ నిర్మించామని చెప్పడం జరిగింది. కాళేశ్వరంపై పిచ్చికూతలు కూస్తూ కూలేశ్వరం అని మాట్లాడుతున్నారు కాళేశ్వరంలో 100 భాగాలు ఉన్నాయి. అన్ని ఇంటెక్ట్ ఉన్నాయి కాలేశ్వరం ప్రాజెక్టులో... 3 బ్యారేజీలు 15 రిజర్వాయర్లు 19 సబ్ స్టేషన్లు 21 పంప్ హౌజులు 203 కిలోమీటర్ల సొరంగాలు 1531 కిలోమీటర్ల గ్రావిటీ కెనాల్స్ 98 కిలోమీటర్ల ప్రెజర్ మెయిన్స్ 141 టిఎంసీల స్టోరేజ్ కెపాసిటీ 530 మీటర్ల ఎత్తుకు లిఫ్ట్

**240 టిఎంసీల నీటి వినియోగం...**

పూర్తిగా ఇవన్నీ ఇంటాక్ట్ ఉన్నాయి..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గంధమల్ల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టుకు నీళ్లు మల్లన్న సాగర్ నుంచి పోతాయి. మల్లన్న సాగర్ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగం. హైదరాబాద్ మూసీ సుందరీకరణకు మల్లన్న సాగర్ నుంచి నీళ్లు తరలిస్తామంటున్నారు. ఆ మల్లన్న సాగర్ కాళేశ్వరంలో అంతర్భాగం. అదేవిధంగా హైదరాబాద్ కు తాగునీటిని మల్లన్న సాగర్ నుంచి ఇస్తామంటున్నారు అది కాళేశ్వరంలో భాగం కాదా. మల్లన్న సాగర్ పై ఆధారపడ్డ గంధమల్లకు టెండర్లు పిలిచి శంకుస్థాపన చేస్తారు. మరో పక్క కాళేశ్వరం కూలింది అని దుష్ప్రచారం చేస్తారు. కాళేశ్వరం ఎప్పటికైనా తెలంగాణకు జీవధార. ఈ విషయం తెలంగాణ ప్రజలకు అర్థమైంది. కాళేశ్వరం కమిషన్ ముందు ఏదీ నోటి మాటగా చెప్పలేదు. అన్నీ సాక్ష్యాధారాలతో సహా సమర్పించాం. క్యాబినెట్ నిర్ణయాలు, వాప్కోస్ రిపోర్టులు, సీడబ్ల్యూసీ లేఖలు అన్నీ సమర్పించినట్లు హరీష్ రావు మీడియాకు తెలిపారు.

# మొదలైన బుజ్జగింపుల పర్వం




హైదరాబాద్, జూన్ 9, (వాయిస్ టుడే) : మంత్రివర్గ విస్తరణ నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలను పార్టీ నాయకత్వం బుజ్జగించే కార్యక్రమాన్ని చేపట్టింది. మంత్రి వర్గ విస్తరణలో పదవులు రాని వారి ఇళ్లకు వెళ్లి స్వయంగా వారితో మాట్లాడుతున్నారు. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి ఇంటికి పీసీసీచీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్రవ్యవహారాల ఇన్ ఛార్జి మీనాక్షి నటరాజన్ లు చేరుకున్నారు. ఈ దఫా విస్తరణలో సుదర్శన్ రెడ్డికి చోటు దక్కలేదు. సుదర్శన్ రెడ్డి ఇంటికి... దీంతో ఆయనను బుజ్జగించేందుకు సుదర్శన్ రెడ్డి ఇంటికి చేరుకుని నేతలు బుజ్జగిస్తున్నారు. విస్తరణలో తనకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని సుదర్శన్ రెడ్డి కోరుతున్నారు. పార్టీలో సీనియారిటీతో పాటు సిన్సియారిటీ, నిజామాబాద్ జిల్లాకు ప్రాతినిధ్యం లేకపోవడంతో తనకు అవకాశం కల్పించాలన్నసుదర్శన్ రెడ్డి పేరును పరిశీలనలోకి తీసుకోలేదు. రెడ్డి సామాజికవర్గానికే ఈ విస్తరణలో చోటు దక్కలేదు. దీంతో ఆయనకు నచ్చ చెప్పేందుకు అగ్రనేతలు సుదర్శన్ రెడ్డి ఇంటికి వెళ్లారు. తర్వాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో కూడా వీరిద్దరూ భేటీ కానున్నారని తెలిసింది

**మూడు సామాజిక వర్గాలకు..**

మంత్రి వర్గ విస్తరణ జరిగింది. ముగ్గురికి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో చోటు దక్కింది. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ ముగ్గురి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో చోటు దక్కింది. ఇద్దరు ఎస్సీ సామాజికవర్గానికి చెందిన వారికి, ఒక బీసీ సామాజికవర్గానికి చెందిన నేతకు మంత్రివర్గంలో చోటు దక్కింది. వీరిలో గడ్డం వివేక్ మాల సామాజికవర్గానికి చెందిన వారు కాగా, అడ్లూరి లక్ష్మణ్ మాదిగ సామాజికవర్గానికి చెందిన వారు. ఇక వెనకబడిన తరగతులకు చెందిన అడ్లూరి లక్ష్మణ్ ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన వారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరయ్యారు. కొత్త మంత్రులకు సంబంధించిన కుటుంబ సభ్యులు కూడా హాజరయ్యారు. గడ్డం వివేక్ ఇంగ్లీష్ లోనూ, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరిలు తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు.

# పార్టీల్లో కోవర్టుల కలకలం..



హైదరాబాద్, జూన్ 9, (వాయిస్ టుడే) : రాజకీయాల్లో గెలవాలన్నా.. గెలిచి నిలవాలన్నా%ౌ% ఎత్తులకు పైఎత్తులు వేయడం వచ్చుండాలి. తమ బలాన్ని నమ్ముకోవడం ఒకెత్తయితే.. ఎదుటివారి బలహీనతల్ని పసిగట్టడం, అవతలివైపు లోగుట్టును ఎప్పటికప్పుడు తెలుసుకోవడం.. మరో బలమైన ఎత్తు. సమకాలీన రాజకీయాల్లో.. అన్ని రాజకీయ పార్టీలూ ఇప్పుడ రెండో ఎత్తుగడమీదే ఎక్కువ ఆధారపడుతున్నట్టు కనిపిస్తోంది. గల్లీ నుంచి ఢిల్లీ పాలిటిక్స్ వరకు.. ప్రధాన పార్టీలను కలవరపెడుతున్న అంశం కూడా అదే. ఇంతకీ, ఆ ముచ్చటేంటి? ఆ కలవరానికి కారణమేంటితెలుగు రాజకీయాల్లో.. ఇప్పుడు ఇలాంటి చర్చే జరుగుతోంది. ఏ పార్టీలో ఎవరి కోవర్టులు ఉన్నారో తెలియని గందరగోళ పరిస్థితులు నెలకొనడమే దీనికి ప్రధానంగా కారణంగా తెలుస్తోంది. చిన్నచితక నాయకులు మాట్లాడేదైతే మరేమంత సీరియస్ ఇష్యూగా పరిగణించాల్సిన అవసరం ఉండేది కాదేమో. రాహుల్ గాంధీ నుంచి.. చంద్రబాబు, కేటీఆర్‌లవరకు%ౌ% బడానేతలు ఈ విషయాన్ని నొక్కి వక్కాణించడమే ఈ స్థాయి చర్చకు దారితీస్తోంది. చర్చకు సంగతి పక్కనపెడితే.. ప్రాంతీయ పార్టీ నుంచి జాతీయ పార్టీల వరకు%ౌ% ప్రతిఒక్క పక్షాన్ని కోవర్టుల సమస్య ఇబ్బంది పెడుతోందనేది మాత్రం స్పష్టమవుతోంది. అయితే, ఏ పార్టీలో ఎవరికెవరు కోవర్టులుగా పనిచేస్తున్నారని తెలుసుకోవడమే ఇప్పుడు సవాలుగా మారింది.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు%ౌ% పార్టీలో కోవర్టులపై ఇటీవల చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి. హత్యా రాజకీయాల్లో తలపండిన వైసీపీ నాయకులు కొందరు కోవర్టుల్ని తెదేపాలోకి పంపి వారి ఎజెండాను నెరవేర్చుకోవాలని అనుకుంటున్నారంటూ బాంబు పేల్చారు. సంతనూతలపాడులో టీడీపీ నేత వీరయ్య చౌదరి, మాచర్లలో మరో ఇద్దరు కార్యకర్తల హత్యలతో.. తనకు అదే అనుమానం కలుగుతోందన్నారు చంద్రబాబు. అలాంటివారిని ఉపేక్షిస్తే మన వేలితో మన కన్ను పొడుచుకున్నట్టేనంటూ.. కార్యకర్తల్ని హెచ్చరించారు.పదేళ్ల పాటు అధికారం చెలాయించిన బీఆర్ఎస్‌ను కూడా ఇప్పుడు కోవర్టుల భయం వెంటాడుతోంది. ఇటీవల కేసీఆర్‌కు కవిత రాసిన అంతర్గత లేఖ.. బయటకు లీకవడంతోనే కోవర్టుల ముచ్చట తెరమీదకు వచ్చింది. అంతర్గత విషయం బయటకెలా వచ్చిందో తేల్చాలని కవిత డిమాండ్ చేయగా %ౌ% పార్టీలో సీఎం రేవంత్రెడ్డి కోవర్టులు ఉన్నారంటూ ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. టైమొచ్చినప్పుడు ఆ కోవర్టులు వాళ్లంతట వాళ్లే బయటపడ్తారంటూ%ౌ% ఇండైరెక్టుగా గట్టి వార్నింగే ఇచ్చారు. ఆలోపు ఇంకెన్ని బీఆర్ఎస్ సీక్రెట్స్ బయటకు వస్తాయో తెలియదు.కేటీఆర్ చెప్పిన దాంట్లో వాస్తవం లేకపోలేదు. ప్రతీ పార్టీలోనూ కోవర్టులు ఉంటారు. అక్కడి అంతర్గత విషయాలను.. తమ బాసులకు చేరవేస్తుంటారు. అయితే, ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో సైతం.. బీఆర్ఎస్‌కు, బీజేపీకి కోవర్టులుగా పనిచేస్తున్నవారు ఉన్నారనే ప్రచారం చాలారోజులుగానే ఉంది. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉండగా%ౌ% వరంగల్ సభలో ఏకంగా రాహుల్‌గాంధీ ఈ విషయాన్ని ప్రస్తావించారు. అలాంటి వారు ఎవరైనా, ఎంతవారైనా తమకు అక్కర్లేదనీ.. బీజేపీలోనో, బీఆర్ఎస్‌లోనో చేరిపోవాలంటూ%ౌ% తేల్చి చెప్పేశారు.కోవర్టులతో చాన్నాళ్లుగా ఇబ్బందపడిన కాంగ్రెస్ పార్టీకి%ౌ% ఇప్పటికీ ఆ బెడద పోలేదని తెలుస్తోంది. జాతీయ స్థాయిలోనూ ఆ పార్టీకి కోవర్టుల సమస్య వెంటాడుతోంది. ఇటీవల గుజరాత్‌లో జరిగిన పార్టీ ముఖ్యనేతల సమావేశంలోనూ రాహుల్ ఇదే విషయాన్ని ఉటంకించారు. కాంగ్రెస్‌లో సగంమందికిపైగా బీజేపీకి కోవర్టులుగా పనిచేస్తున్నారంటూ%ౌ% తీవ్రవ్యాఖ్యలు చేశారు. వారివల్లే పార్టీ నష్టపోతోందని చెప్పారు.చంద్రబాబైనా, కేటీఆరైనా, రాహుల్ గాంధీ అయినా.. ఎవరు చెప్పినా కోవర్టుల ముచ్చట కొత్తదేం కాదు. మరీ ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో కోవర్టు సంస్కృతి ఎప్పటి నుంచో ఉందంటారు రాజకీయ విశ్లేషకులు. అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ నేతలు తమ పనులకోసం అధికారపక్షంతో అంటకాగిన సందర్భాలు చాలానే ఉన్నాయనే ప్రచారం ఉంది. తెలంగాణలో కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు%ౌ% చాలామంది కాంగ్రెస్ నేతలు ఇలాంటి ఆరోపణలే ఎదుర్కొన్నారు. జగ్గారెడ్డి, కోమటిరెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహా భట్టి విక్రమార్క వరకు.. అందరూ ఈ ఆరోపణలు ఎదుర్కొన్నవారే. గతంలోనూ ఇలాంటి రాజకీయాలు చేసిన నేతలు.. కాంగ్రెస్‌లో సొంతనేతలను ఓడించుకున్న పరిస్థితులు ఉన్నాయ్.కాళేశ్వరం కమిషన్ ముందు హాజరైన బీజేపీ ఎంపీ ఈటల విషయంలో.. కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు తిప్పికొడుతున్న బీజేపీ%ౌ% అసలు కోవర్టులు కాంగ్రెస్‌లోనే ఉన్నారనీ, వారంతా బీఆర్ఎస్ కోసం పనిచేస్తున్నారనీ ప్రతివిమర్శలు చేస్తోంది. పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ , కేసీఆర్‌కు అనుకూలంగా కోవర్టు రాజకీయాలు చేస్తున్నారంటూ.. బీజేఎల్పీ లీడర్ మహేష్‌గౌడ్ ఆరోపించారు. 2014 లోకసభ ఎన్నికల్లో పరోక్షంగా అప్పటి బీఆర్ఎస్ అభ్యర్థి కవితకు మద్దతునిచ్చారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.అధికారంలో ఉన్నా, లేకపోయినా%ౌ% ప్రధాన రాజకీయ పార్టీలను ఇప్పుడు కోవర్టుల అంశం కుదిపేస్తోంది. ఈ సమస్యంతో అప్పట్లో అతలాకుతలమైన హస్తం పార్టీ అధికారం దక్కించుకోగా, ఇప్పుడు బీఆర్ఎస్‌ను ఆ సమస్య వెంటాడుతున్నట్టు తెలుస్తోంది. మరి, ఏ పార్టీకి ఎవరు కోవర్టులున్నారు? ఎంతమంది ఉన్నారు? వాళ్లెవరు? అనే విషయం ఎలా బయటకొస్తుందో? ఎప్పుడు బయటపడుతుందో చూడాలి.

మొదటిపేజీ తరువాయి)

## ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన డిప్యూటీ సీఎం బట్టి, మంత్రి పొన్నం, శాసన మండలి చైర్మన్ గుత్తా

చేసుకున్నారు. మహిళలు హాస్పిటల్, గుడి కి ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. దేవాలయాల దగ్గర రద్దీ కనిపిస్తుంది అంటే ఆర్టీసీ లో మహిళలకు ఉచిత ప్రయాణం ఇవ్వడమే. నెలకు 330 కోట్లు ఆర్టీసీకి ప్రభుత్వం ఇస్తుంది పిఎఫ్, సిసిఎస్ బకాయిలు ప్రభుత్వం చెల్లిస్తుంది. ఆర్టీసీ లాభాల బాటలో తీసుకుపోతుంది అంటే రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం చేస్తున్నాం. వారి సమస్యలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి కార్మికుల సంక్షేమం వారి సేవలు గుర్తిస్తూనే ఆర్టీసీ సంస్థ పరిరక్షిస్తూ ముందుకు పోతున్నాం. 45 ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభిస్తున్నాం ఇవి సూర్యాపేట నుండి హైదరాబాద్, ఖమ్మం, హనుమకొండ తదితర ప్రాంతాల్లో ప్రయాణం చేస్తాయి నల్గొండ కేంద్రంలో కూడా ఈవి బస్సులు ప్రారంభం చేసుకుంటున్నాం. హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్, వరంగల్ లలో ఎలక్ట్రిక్ బస్సులు ప్రారంభించాం. ఆర్టీసీ అంటే ప్రజలది ప్రభుత్వంది దీనిని పరిరక్షించుకోవాలి ఎక్కడ గ్రామాల్లో చూసినా బస్సులు కావాలని అడుగుతున్నారు శాసన సభ్యులు బస్సులు అడుగుతున్నారు. నూతన బస్సుకు కొనుగోలు చేస్తున్నాం అన్ని మండలాలు జిల్లాలకు జిల్లాల నుండి రాజధానికి బస్సులు కనెక్ట్ చేస్తున్నాం.

## సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు

ఆయనను అరెస్టు చేసి పోలీసు వాహనంలో విజయవాడకు తరలిస్తున్నారు. ఇటీవల డిబేట్ సందర్భంగా అమరావతి మహిళలు వేశ్యలు అంటూ విశ్లేషకులు కృష్ణం రాజు చేసిన వ్యాఖ్యల్ని సాక్షి యాజమాన్యం ఇప్పటికే ఖండించినట్లు ఆయన తెలిపారు. ఇలాంటి వ్యాఖ్యలు సరికాదని, సమస్యలు కొని తెచ్చుకోవడమేనని కొమ్మినేని శ్రీనివాసరావు సైతం ఆ వ్యాఖ్యల్ని ఖండించారని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగం ద్వారా పాలన సాగిస్తుందని కొమ్మినేని అన్నారు. తాను సీనియర్ సిటిజన్‌నని, సీనియర్ జర్నలిస్ట్ నని.. అయినా తన వరకు రెడ్‌బుక్ రాజ్యాంగం వచ్చిందని వ్యాఖ్యానించారు. తనపై నమోదైన కేసుకు సంబంధించి వివరాలు, ఫిర్యాదుదారు వివరాలు పోలీసులు చెప్పడం లేదన్నారు. ప్రజా గళాన్ని వినిపించేందుకు తాను డిబేట్ లలో పాల్గొంటానని.. తనను అడ్డుకోవడం ప్రజాస్వామ్య ఉల్లంఘనేనని తన అరెస్ట్ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అన్నారు.

## పెరుగుతున్న కరోనా కేసులు

చికిత్స పొందుతున్న ఆ బాలిక మరణించడంతో ఆమె కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

**కొత్త వేరియంట్ వేగంగా వ్యాపిస్తుందా?**

దేశంలోని చాలా కోవిడ్ కేసులు JN.1, NB.1.8.1, LF.7 వంటి ఒమిక్రాన్ ఉపరకాలతో ముడిపడి ఉన్నాయి. ఈ వైరస్ లు త్వరగా వ్యాప్తి చెందుతాయి.. కానీ అవి అంత ప్రమాదకరమైనవి కావు. వాటి లక్షణాలు కూడా తేలికపాటివి. ముఖ్యంగా మధుమేహ వ్యాధిగ్రస్తులు, శ్వాసకోశ వ్యాధులు ఉన్న రోగులు, వృద్ధులు, చిన్న పిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలి.

## భూభారతి మాకు ఎన్నికల రెఫరెండమే!

ప్రాజెక్టులను, లిఫ్టులను పూర్తిచేసి తీరుతామని చెప్పారు. సాగర్ ఎడమకాల్వ మరమ్మతులకు రూ.67 కోట్లతో ప్రతిపాదనలు వచ్చాయని, వాటిని మంజూరు చేయిస్తామని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు డబ్బు రూ.15,181 కోట్లను 12 లక్షల మంది రైతులకు చెల్లించినట్లు వెల్లడించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు జరుగుతుందన్న అక్కసుతోనే బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో రోడ్లను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, వేముల వీరేశం, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి 11 ఏళ్లు

చీణూ సర్కార్ దృష్టిపెట్టిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 11 ఏళ్లలో విభిన్న రంగాల్లో అనేక మార్పులు వచ్చాయన్నారు. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్.. మా ఎన్డీఏ సూత్రం.. అదే లక్ష్యంతో ముందుకు వెళ్తామని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆర్థిక వృద్ధి నుంచి సామాజిక అభ్యున్నతి వరకు ప్రజల సమగ్ర పురోగతిపై దృష్టి సారించామని తెలిపారు. సమష్ఠి విజయం పట్ల గర్విస్తున్నా.. వికసిత్ భారత్ నిర్మాణానికి ముందుకెళ్తున్నామని మోదీ పేర్కొన్నారు. ఈ మేరకు చ11%ఝుతీయాటూవఝు% హ్యాష్ ట్యాగ్ తో ట్వీట్ చేశారు.గత 11 సంవత్సరాలలో తమ ప్రభుత్వం తీసుకువచ్చిన ప్రతి పథకం పేదల సంక్షేమాన్ని నిర్ధారించడంపై దృష్టి పెట్టిందని మోదీ పేర్కొన్నారు. ఉజ్వల లేదా ప్రధానమంత్రి ఆవాస్, ఆయుష్మాన్ భారత్ లేదా భారతీయ జనౌషధి లేదా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి అయినా, ఈ పథకాలన్నీ దేశప్రజల ఆశలను నెరవేర్చాయన్నారు. ఈ సమయంలో, పూర్తి అంకితభావం, సేవా స్ఫూర్తితో ప్రజల జీవితాలను సులభతరం చేయడానికి తాము అన్ని ప్రయత్నాలు చేసామని మోదీ తెలిపారు. గత పదకొండు సంవత్సరాలుగా అనేక సానుకూల మార్పులు వచ్చాయని.. ఇవి 'జీవన సౌలభ్యాన్ని' పెంచాయని మోదీ పేర్కొన్నారు. నమో యాప్ ఈ పరివర్తనాత్మక ప్రయాణంలో మిమ్మల్ని ఇంటరాక్టివ్ గేమ్‌లు, క్విజ్‌లు, సర్వేలు, సమాచారం, నిమగ్నం, స్ఫూర్తినిచ్చే ఇతర ఫార్మాట్‌ల ద్వారా వినూత్న పద్ధతిలో తీసుకెళుతుందని వివరించారు. సుపరిపాలన %-% పరివర్తనపై స్పష్టమైన దృష్టి ని కేంద్రీకరించామని.. 140 కోట్ల మంది భారతీయుల ఆశీర్వాదాలు.. సమిష్టి భాగస్వామ్యంతో, భారతదేశం విభిన్న రంగాలలో వేగవంతమైన మార్పులను చూసిందని మోదీ పేర్కొన్నారు. 11 సంవత్సరాలుగా ప్రభుత్వం చేపట్టిన రైతు అనుకూల కార్యక్రమాలు ఎంతగానో ప్రభావం చూపుతున్నాయని, వ్యవసాయ సమాజానికి గౌరవం, శ్రేయస్సులో ఇది ఒక ముఖ్యమైన దశ అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నొక్కిచెప్పారు. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ ఫసల్ బీమా వంటి కీలక కార్యక్రమాలను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.. వీటిని రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న ముఖ్యమైన చర్యలుగా అభివర్ణించారు. కనీస మద్దతు ధర (%మీఎా%) నిరంతరం పెరుగుతుండటం వల్ల, దేశంలోని ఆహార ఉత్పత్తిదారులు తమ పంటలకు న్యాయమైన ధరలను పొందడమే కాకుండా, వారి ఆదాయంలో పెరుగుదలను కూడా అనుభవిస్తున్నారని ప్రధానమంత్రి తెలిపారు. దేశంలోని కష్టపడి పనిచేసే రైతులకు సేవ చేయడం తన ప్రభుత్వానికి లభించిన గౌరవమని ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. గత 11 సంవత్సరాలను గుర్తుచేసుకుంటూ, ప్రభుత్వం చేపట్టిన వివిధ కార్యక్రమాలు రైతుల శ్రేయస్సును పెంచడమే కాకుండా వ్యవసాయ రంగం మొత్తం పరివర్తనకు దోహదపడ్డాయని ఆయన అన్నారు. "రైతు సంక్షేమం కోసం మా ప్రయత్నాలు రాబోయే కాలంలో మరింత శక్తితో కొనసాగుతాయి" అని మోదీ అన్నారు.

# సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్ లో అపరిశుభ్రంగా ఉండడంతో మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ఫిర్యాదు

కుత్బుల్లాపూర్ జూన్ 9(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో ప్రజావాణిలో సుభాష్ నగర్ డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్ లో పారిశుధ్య పనులు సరిగా చేయకపోవడంతో ఎక్కడకక్కడ చెత్త చెదారం ఎక్కువగా ఉండటం సరైన సూపర్వైజర్ లేక కాలనీ అపరిశుభ్రంగా తయారవుతుంది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు కాలనీవాసులు మున్సిపల్ ఉప కమిషనర్ నరసింహన్ దృష్టికి తీసుకువెళ్లి ఈ సమస్య పరిష్కరించాలని వచ్చేది వర్షాకాలం కాబట్టి ఇప్పుడే సరిగా లేకపోతే అంటూ వ్యాధులు ప్రభలే అవకాశం ఉంది కాబట్టి శానిటేషన్ మీద పూర్తిగా దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని కాలనీవాసులు ఉప కమిషనర్ కోరారు. సానుకూలంగా స్పందించిన ఉప కమిషనర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇటువంటి ఘటనలు ఎక్కడ ముందు ముందు జరగకుండా ఫిర్యాదులు రాకుండా చేయాలని అధికారులను కోరారు.




దోమల మందు ఫాగింగ్ మరియు స్ప్రే మందు సరిగా కొట్టడం లేదని దీనిపై కూడా చర్యలు తీసుకోకపోతే రానున్న రోజుల్లో ధర్నా నిర్వహిస్తామని కాలనీవాసులు ఆరోగ్యంగా ఉండేటట్టు దోమలు ఎక్కువ కాకుండా చూడాలని ఉప కమిషనర్ నరసింహ కోరగా వెంటనే ఎంతమాలజీ అధికారులను వారు ఆదేశించడం జరిగింది.

జిహెచ్ఎంసి పార్కులో గతంలో బోర్ వేసేటప్పుడు వాకింగ్ ట్రాక్ తవ్వి మళ్లీ నిర్మించకుండా గుంతల గుంతలుగా ఉండటం వలన వాకింగ్ చేసే వారికి ఇబ్బందికరంగా మారింది . ఈ సమస్య కూడా పరిగణలో తీసుకుని వెంటనే ఆ ట్రాక్ను రిపేర్ చేయాలని కోరడం జరిగింది. అలాగే పార్క్ సెక్యూరిటీ రూమ్ పెచ్చులు ఊడిపోవడం వలన వచ్చేది వర్షాకాలం కాబట్టి ఆ రూమ్ కూలిపోయే అవకాశం ఉంది కావున దాన్ని కూడా కొత్త రూమ్ నిర్మించాలని ఉపక కమిషనర్ కోరడం జరిగింది. అట్టి పార్కులో ఎంట్రెన్స్ బోర్డు కూడా ఊడిపోవడంతో నూతన బోర్డు నిర్మించాలని ఉప కమిషనర్ కోరడం జరిగింది. స్పందించిన కమిషనర్ అక్కడ ఉన్న ఈఈ గణేష్ మాట్లాడి సమస్య పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుబ్బల లక్ష్మీనారాయణ, ఆలూరి వెంకట శేషాచారి, పివి భాస్కర్ రెడ్డి, పూర్ణచంద్రగుప్త, కూరపాటి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మరక్షణకు కరాటే చక్కటి సాధనం

### జేకేఏఐ చీఫ్ ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్

కాచిగూడ, జూన్ 09: ఆత్మరక్షణ కోసమే కాదూ.. ఆరోగ్యానికి 'కరాటే' చక్కటి సాధనంగా ఉపకరిస్తుందని జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ ఎగ్జామినర్ షిహాన్ రాపోలు సుదర్శన్ అన్నారు. కరాటే కోచ్ దామోదర్ నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం కాచిగూడ లోని హెల్త్ లీగ్ క్రీడా మైదానంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. వివిధ విభాగాల్లో పోటీ పడిన విద్యార్థుల్లో అర్హత సాధించిన ధృవ దుదత్, భూమి దేశముఖ్, సృష్టి దేశముఖ్, అథర్వ్. సంకల్ప్ కులకర్ణిలకు (జూనియర్ రెడ్ బెల్ట్), గజానంద్ (ఎల్లోబెల్ట్), ఎస్.సాయి శ్లోక్ కుమార్, పవన్ (ఆరెంజ్ బెల్ట్), రితికా ప్రియదర్శిని, శ్రీవెల్లా శ్రేయ, దక్ష్ చావ్లా. సర్వేష్ (గ్రీన్ బెల్ట్), రియా డిపెన్ కొటేచా, వర్షిత (బ్లూ బెల్ట్), యశ్వి మాండవియా, హెచ్. అభిరాజ్ ఐతాల్ (పర్పుల్ బెల్ట్). శ్రావణి (బ్రౌన్ 1), సుమన్ (బ్రౌన్ 2), నక్ష్ చందరాణ (బ్రౌన్) లకు ధృవీకరణ పత్రాలతో పాటు కలర్ గ్రేడింగ్ బెల్టులను ప్రధానం చేశారు. హెల్త్ లీగ్ సెక్రెటరీ శాంతి స్వరూప్ లేలే, కరాటే కోచ్లు దామోదర్ నాయక్, కృష్ణ, సుజన్, పిల్లల తల్లిదండ్రులు, తదితరులు హాజరయ్యారు.



## భారతదేశం నరేంద్ర మోడీ తీరుతో ప్రపంచం గర్వపడింది

### అడిగ్మెంట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయి కృష్ణ యాదవ్

సికింద్రాబాద్, జూన్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): దేశంలో 11 ఏళ్ల మోడీ పాలన ఆపరేషన్ సింధూర్ సైనికుల ధైర్య సాహసాలు ఉగ్రవాదంపై పై చేయి సాధించి విజయాన్ని చేకూర్చిన భారతదేశం ప్రధాని నరేంద్ర మోడీ తీరుతో ప్రపంచ దేశాలు గర్వించాయని అడిక్మెట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు సాయి కృష్ణ యాదవ్ అన్నారు. సోమవారం డివిజన్ నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పూసరాజు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ శేష సాయి హాజరయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ పూర్తిస్థాయి కమిటీని నియమించారు. వైస్ ప్రెసిడెంట్ సుజజా, చంద్రశేఖర్, ఓం ప్రకాష్, ప్రదీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి కే రాజకుమార్, గంగుల జనార్దన్ రెడ్డి, సెక్రటరీ కవిత రాజ్ కుమార్ బాలరాజ్ నర్సింగ్, ట్రెజరర్ కుమారి నియమితులయ్యారు. అనంతరం పూసరాజు మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల కళ అయినా జనగణన కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీ చేపట్టారని దీనిలో భాగంగా కులగణన కూడా చేపట్టడం సంతోషకరమన్నారు. రొయ్యూరు శేష సాయి మాట్లాడుతూ గత 11 సంవత్సరాల పాలనలో ప్రధాని మోడీ తీసుకున్న నిర్ణయాలు విజయాలను వివరించారు. కేంద్రంలో ప్రధాని మోడీ బాధ్యతలు చేపట్టిన తర్వాత భారతదేశం ప్రపంచ దేశాల్లో ఒక గుర్తింపును తెచ్చుకుందని తెలిపారు. అలాంటి పార్టీకి ప్రధానికి మనతోపాటు ప్రజల మద్దతు ఉండాలని కోరారు.

## పేదల వైద్య సేవలకు పద్మారావు గౌడ్ సహకారం

సికింద్రాబాద్, జూన్ 9 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన అనిల్ కుమార్, రాజేశ్వరి లు అనారోగ్యంతో సతమతమవుతున్న దశలో సమాచారం అందుకున్న స్థానిక శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ వారి కి రూ. నాలుగున్నర లక్షల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి లెటర్ అఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సీ) పత్రాలను సితాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో సోమవారం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని పద్మారావు గౌడ్ అన్నారు. ప్రజలు అత్యవసర సందర్భాల్లో సితాఫలమండీ లోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.




## ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతా

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ జూన్ 9(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలు స్వీకరించి సానుకూలంగా స్పందించారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అనునిత్యం నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తూ.. ప్రజా సంక్షేమానికి నిరంతరం పాటుపడుతన్నారు.నియోజకవర్గం ప్రజలు ప్రజా ప్రభుత్వ ఫలాలను సాధ్వినియోగం చేసుకోవాలని కోరారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళ సంఘాల, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.




## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు ప్రారంభం

కుత్బుల్లాపూర్ జూన్ 9(వాయిస్ టుడే) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ శ్రీరామ్ నగర్ పరిధిలోని బేకరీ గడ్డ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. జిహెచ్ఎంసి ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 29,00,000 రూ మంజూరు చేయించి రోడ్డు ప్రారంభించిన లినియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, 126 అధ్యక్షులు గణేష్, గఫ్ఫార్, యూసీఫ్, రహీమ్, ఖలీమ్, చాంద్ భాయ్, కాజా, మహేష్, ఖదీర్, జలీల్ ఖాన్, ఫయాజ్, యాదుల్, ఇస్మాయిల్, గుప్తా, మెహబూబ్, గౌస్ ఉద్దీన్, విజేందర్, సౌరవ్ మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.




## మా సర్కిల్‌లో పనులను పర్యవేక్షించండి

### జోనల్ కమిషనర్ సిపిఐ వినతిపత్రం

కుత్బుల్లాపూర్ జూన్ 9(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్,గాజులరామారం సర్కిల్ లో సిపిఐ గా ఒకే సమస్యలు పై ఇప్పటికి 3సార్లు వినతిపత్రం,ఒకసారి ధర్నా చేసినప్పటికి నేటికీ సమస్య పరిష్కారం అవట్లేదని మీరైన స్పందించాలని నేడు ప్రజవానిలో కూకట్పల్లి జోనల్ కమిషనర్ సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. సర్కిల్ పరిధిలో బహుళ అంతస్తులు పై చర్యలు శూన్యమని అవి అధికారులకు కాసులు కురిపిస్తున్నాయని ప్రజలు అనుకుంటున్నారని పిర్యాదులు ఇస్తే కనీసం స్పందన లేదని,రోడ్డు వెడల్పు చేసి వాహనాలు పార్కింగా కోసం ఉపయోగపడుతుందని, సీసీ రోడ్డు పై సీసీ రోడ్డు వేస్తున్నారని అధికారులు ఆశస్త్రీయంగా కేవలం ప్రజల డబ్బులను దుబారా చేస్తున్నారని కావున సిపిఐ గా ఇచ్చిన పిర్యాదులను వెంటనే పరిష్కరించాలని కోరారు. లిఈ కార్యక్రమంలో సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,కార్యవర్గ సభ్యులు కృష్ణ,శ్రీనివాస్,మనోహర చారీ,ప్రజానాట్యమండలి బాబు,ప్రభాకర్,యాదయ్య లు పాల్గొన్నారు.

## కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను కలిసిన రాష్ట్ర అధ్యక్షులు దేవయ్య పటేల్



హైదరాబాద్‌బీ జూన్9(వాయిస్ టుడే): తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డా కొండ దేవయ్య పటేల్ కరీంనగర్ జిల్లా కేంద్రంలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిని సోమవారం బండి సంజయ్ ను కలిశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ ఎన్నికల రాష్ట్రవ్యాప్తంగా 25 వేల గ్రామ సంఘాలు ఉన్నాయని, ప్రతి గ్రామ, మండల జిల్లా స్థాయి అధ్యక్షులు ప్రధాన కార్యదర్శుల ఎన్నికల ప్రక్రియ ద్వారానే రాష్ట్ర అధ్యక్షుని ఎన్నుకోవాలని కోరారు. ప్రజా స్వామ్య పద్ధతిలో 119 నియోజకవర్గ కేంద్రాలలో ఒకేరోజు ఓటింగ్ ద్వారా ఎన్నికల నిర్వహించాలని కొండా దేవయ్య పటేల్ మంత్రిని కోరాగా అందుకు వారు సానుకూలంగా స్పందించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగాలని నిర్వహించుకోవాలని సూచించారు.

## రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం దక్కించుకున్న వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కు శుభాకాంక్షల వెల్లువ



హైదరాబాద్ :జూన్ 9(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో భాగంగా ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన వాకిటి శ్రీహరి ముదిరాజ్ కు మంత్రి పదవి దక్కడంతో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను. తెలంగాణ ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సామాజిక వర్గం తరపున మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసే శాలువాతో సత్కరించి అనంతరం నూతన మినిస్టర్ కోటర్స్ లో నివాసం ఉంటున్న మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూక్ష్మ చిన్న మధ్యతర పరిశ్రమలు, ( ఎమ్మెస్ ఎమ్మి ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మర్రి ప్రభాకర్ ముదిరాజ్, తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చింతల నీలకంఠం ముదిరాజ్, రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి బోయిని శ్రీనివాస్ ముదిరాజ్, సీనియర్ పత్రిక సంపాదకులు జయ ప్రకాష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహబూబ్ నగర్ జిల్లా సంజీవ్ ముదిరాజ్, వెంకటేష్, సీనియర్ కాంగ్రెస్ బాల కనకయ్య ముదిరాజ్, కరీంనగర్ జిల్లా ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు ముదిరాజ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన, సౌకర్యాలు కల్పించాలి

### కూకట్‌పల్లి బీజేపీ అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు

కూకట్‌పల్లి, జూన్ 9(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గంలో నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో కూకట్ పల్లి అసెంబ్లీ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలలను సోమవారం భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు సందర్శించారు, కార్యక్రమంలో భాగంగా కళాశాలలో విద్యార్థులకు అందుతున్న మెరుగైన విద్యా విధానాన్ని మరియు అడ్మిషన్ల ప్రక్రియను సంబంధిత ప్రధానోపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాదాన్యత ఇవ్వాలని.. ప్రైవేటు విద్యాసంస్థల నుంచి ప్రభుత్వ విద్యా సంస్థలకు విద్యార్థుల వలసలు పెరుగేలా నూతన సంస్కరణలు అమలు చేయాలని సూచించారు, విద్యార్థులకు నాణ్యమైన మెరుగైన విద్యను అందించేందుకు ఏఐ ఆధారిత డిజిటల్ విద్యాబోధన అమలు చేయాలని, అదేవిధంగా విద్యార్థులకు మరుగుదొడ్లు, ఆటస్థలంతో పాటు లైబ్రరీ వ్యవస్థను మెరుగు పరచాలని సందర్భంగా కాంతారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్ గౌడ్, భగవంత్ రెడ్డి, గోపి, సూరిబాబు, వెంకటరమణ, జగదీష్, లక్ష్మి పాల్గొన్నారు.



## మూసాపేట బస్తీలలో తాగునీటి సరఫరాను మరింత మెరుగు పరచండి

కూకట్‌పల్లి, జూన్ 9(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ బస్తీ పర్యటనలో భాగంగా హనుమాన్ చౌక్ నుండి ఇందిరాగాంధీ విగ్రహం వరకు వాటర్ వర్క్స్ జీఎం అధికారులు గతంలో మరియు ఎండీకి 600 ఎంఎం డైయా యూజీడీ ఫైప్ లైన్ వేయాలని తెలపడంతో నేడు వాటర్ వర్క్స్ ఇన్స్పెక్టర్ వినయ్ వచ్చి పరిశీలించి ఎస్టిమేషన్ ప్రిపేర్ చేస్తానని తెలిపారు.అదేవిధంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద మంచినీటి పైపులైను 4 ఇంచ్ ల నుండి 6 ఇంచ్ పెంచి నూతన పైప్ లైను వేయాలని జీహెచ్ఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ కు సూచించారు.



## డెక్కన్ పామ్ రెస్టారెంట్‌పై కఠిన చర్యలకు ఆదేశం

సికింద్రాబాద్, జూన్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి) : అపరిశుభ్ర వాతావరణంలో కుళ్లిపోయిన చికెన్ తో బిర్యానీ తయారు చేసి ప్రజల అనారోగ్యాలకు కారణం అవుతున్న హోటల్ పై కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించిన డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి. సోమవారం రోజు తార్నాక చౌరస్తా వద్ద గల డెక్కన్ పామ్ రెస్టారెంట్ లో కుళ్లిపోయిన చికెన్ ఉపయోగించి బిర్యానీ తయారు చేసి ప్రజలకు అందిస్తున్నారన్న సమాచారంతో స్పందించిన డిప్యూటీ మేయర్ రెస్టారెంట్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా నిలువ ఉంచిన అపరిశుభ్రమైన ఆహార పదార్థాలు గుర్తించి రెస్టారెంట్ యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారులతో మాట్లాడిన డిప్యూటీ మేయర్, డెక్కన్ పామ్ రెస్టారెంట్‌లో ఉన్న అన్ని నాన్-హైజినిక్ పదార్థాలపై వెంటనే ఇన్స్పెక్షన్ చేయించి, కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, ఆహార నాణ్యతకు దూరమైన అన్ని సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవడం ద్వారా నగర ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడటానికి కట్టుబడి ఉన్నామన్నారు. హోటల్స్, రెస్టారెంట్ల యజమానులు తగిన నిబంధనలు పాటించకపోతే చట్టపరమైన చర్యలు తప్పవు, అని హెచ్చరించారు. నగరంలోని అన్ని రెస్టారెంట్లు, హోటల్స్, టిఫిన్ సెంటర్లలో ఫుడ్ సేఫ్టీని పర్యవేక్షించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## బ్రాహ్మణులకు మంచు మోహన్ బాబు క్షమాపణ చెప్పాలి

**తెలంగాణ బ్రాహ్మణ సేవా సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు....**



సికింద్రాబాద్, జూన్ 9 (వాయిస్ టుడే ప్రతినిధి): కన్నప్ప సినిమా లో పిలక, గిలక సన్నివేశాలను తొలగించి బ్రాహ్మణులకు మంచు మోహన్ బాబు క్షమాపణ చెప్పాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సోమవారం బాగ్లిం గంపల్లిలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణులు, ఇతర కులాలు, మతాల వారిని మోహన్ బాబు తరచు సినిమాలో కించపరుస్తున్నారని ఆరోపిం చారు. మంచు మోహన్ బాబు కుటుంబం బ్రాహ్మణులపై పగపట్టిందని పేర్కొన్నారు. గతంలో దేనికైనారెడీ అనే సినిమాలో బ్రాహ్మణులను కించపరిచే సన్నివేశాలను చిత్రించడమే కాకుండా బ్రాహ్మణులపై భౌతికదాడులపై జరిగిన సంఘటనలు, సంబంధిత బ్రాహ్మణులను ఉస్మానియా ఆస్పత్రిలో చేర్పించి చికిత్సలు అందించిన సంఘటనలు ఉన్నాయని పేర్కొన్నారు. కన్నప్ప సినిమాలో పిలక, గిలక అనే పాత్రలు రూపొందించి చిత్రించి బ్రాహ్మణులను కించపరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. కన్నప్ప సినిమాపై కోర్టులో కేసు ఉండగానే ఫ్రీజ్ రీలిజ్ ఈవెంట్ నిర్వహించడం చట్ట వ్యతిరేక చర్య అన్నారు. మోహన్బాబు వెంటనే క్షమాపణ చెప్పకపోతే తెలంగాణ బ్రాహ్మణ సేవా సమాఖ్య పెద్ద ఆందోళన చేపట్టి సినిమా రిలీజ్ను అడ్డుకుంటామని హెచ్చరించారు.

## విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం శోచనీయం

**ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడీ లను అరికట్టాలి...**

**బుక్స్, యునిఫామ్స్ దందా నీ అరికట్టాలి: ఎస్ఎఫ్ఐ....**




సికింద్రాబాద్, జూన్ 09 (వాయిస్ టుడే ప్రతినిది): ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న దోపిడీలను అరికట్టాలని, అధిక ఫీజులను నియంత్రించాలని పలుమార్లు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించకపోవడం శోచనీయమని, అధికారులు మామూళ్లకు ఆశపడి చర్యలు తీసుకోవడం లేదనీ ఎస్ఎఫ్ఐ ఆరోపించింది. సోమవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రైవేట్ కళాశాల దోపిడీలపై సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు లెనిన్, జిల్లా కార్యదర్శి అశోక్ రెడ్డి, నాగేందర్, శ్రీమాన్, స్టాలిన్, సహన సాయి లు పాల్గొని మాట్లాడారు. నూతన విద్యాసంవత్సరం ప్రారంభం కావడంతో ప్రయివేటు, కార్పొరేటు విద్యాసంస్థల ఫీజు దోపీడీ షురు అయ్యిందనీ, దాంతో పాటుగానే తల్లి దండ్రుల గుండెల్లో దడ మొదలైందన్నారు. నగరంలో ఏటా అడ్డగోలుగా పుట్టుకొస్తున్న పాఠశాలలు, ఎలాంటి గుర్తింపు లేకున్నా, రకరకాల పేర్లతో ఇష్టం వచ్చినట్టుగా ఫీజులు వసూలు చేస్తున్నాయనీ, అడ్మిషన్ నుంచి మొదలయ్యే దోపీడీ కాస్త, పిల్లలకు అందించే పుస్తకాలు, బెల్ట్, టై, బూట్లు, డ్రెస్సు ల వరకు వారి వద్దే కొనాల్సి ఉంటుందని, ఇలా అధిక ఫీజులు వసూలు చేసే యాజ మాన్యాలపై నిఘా పెట్టాల్సిన జిల్లా యంత్రాంగం వారిచ్చే మామూళ్లకు ఆశపడి చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నాయన్నారు. ఫలితంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఏటా ప్రతి ఏడాదీ నిలువు దోపీడీకి గురి కావాల్సి వస్తుందన్నారు. ఈ విద్యా సంవత్సరం 20-30 శాతం ఫీజులు పెంచడం సరి కాదన్నారు, వీటికి అదనంగా పుస్తకాలు, బెల్ట్, టై, బ్యాడ్జీ, డ్రెస్సులు, బ్యాగు వంటి వస్తు సామాగ్రిని అధిక ధరలకు విక్రయిస్తున్నారన్నారు. విద్యావ్యవస్థ ఉన్నది విద్యా అందించేందు కే గానీ, వ్యాపారం చేసుకోవడానికి కాదనీ, ఇకనైనా అధికారులు జీవో నెంబర్-1ని సమర్థవంతంగా అమలు చేసి ప్రైవేటు కార్పోరేట్ విద్యాసంస్థల దోపిడీ లను అరికట్టాలన్నారు.

# కాచిగూడ రైల్వేస్టేషన్ ముఖ ద్వార విద్యుత్ దీపాలంకరణ

**జాతికి అంకితం చేసిన కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి**




సికింద్రాబాద్, జూన్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): కాచిగూడ రైల్వే స్టేషన్ ముఖ ద్వారానికి 2.23 కోట్ల వ్యయంతో చారిత్రక నేపథ్యం ఉన్న కాచిగూడ రైల్వే స్టేషన్ కు పాసడ్ ఎలిమినేషన్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. సోమవారం రోజు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విద్యుత్ దీపాలంకరణను జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలోఎం. అనిల్ కుమార్ యాదవ్, అద్దంకి దయాకర్ ,డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్,ఇతర సీనియర్ రైల్వే అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, గతంలో పర్యాటక మంత్రిగా పనిచేస్తున్న సమయంలో కాచిగూడ స్టేషన్ ముఖ ద్వార విద్యుత్ దీపాలంకరణ ప్రాజెక్టుకు ఆమోదం లభించిందని అన్నారు. రూ. 2.23 కోట్ల అంచనా వ్యయంతో ముఖభాగం విద్యుత్ దీపాలంకరణను పూర్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఐకానిక్ కాచిగూడ రైల్వే స్టేషన్‌ను 1916లో ఇండో గోతిక్ వాస్తుశిల్పంతో నిర్మించారని ఆయన అన్నారు. స్టేషన్ భవనం యొక్క చారిత్రక ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, 775 ఆధునిక ఎల్.ఈ.డి లైటింగ్ పరికరాలను ఉపయోగించి ముఖ ద్వార విద్యుత్ దీపాలంకరణ చేశామని ఆయన అన్నారు. సగటున రోజుకు 50,000 మంది ప్రయాణికులు స్టేషన్‌ను సందర్శిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. చాలా సంవత్సరాలుగా కాచిగూడ స్టేషన్ అనేక అవార్డులను అందుకుందని మరియు భారతీయ రైల్వేలలో నంబర్ వన్ ఇంధన సామర్థ్య స్టేషన్ అని ఆయన తెలియజేశారు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మార్గదర్శకత్వంలో, ఇంధన పొదుపు కోసం కాచిగూడ స్టేషన్‌లో 400 కె. డబ్లూ పి. రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద తెలంగాణలోని 40 రైల్వే స్టేషన్లను పునరాభివృద్ధి చేస్తున్నామని. ఇందులో బేగంపేట, కరీంనగర్, వరంగల్ రైల్వే స్టేషన్ల పనులు పూర్తయ్యాయని, ఇటీవల ప్రధానమంత్రి వాటిని ప్రారంభించారని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులు రూ. 720 కోట్లతో చేపట్టామని, పనులు వేగంగా జరుగుతున్నాయని ఆయన తెలియజేశారు. నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రైలు మౌలిక సదుపాయాల అభివృద్ధికి పూర్తిగా కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రూ.42,219 కోట్ల విలువైన రైలు అభివృద్ధి ప్రాజెక్టు పనులు జరుగుతున్నాయని అన్నారూ. అనిల్ కుమార్ యాదవ్, అద్దంకి దయాకర్ డా. పాల్వాయి హరీష్ బాబు, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజార్ అరుణ్ కుమార్ జైన్ లు మాట్లాడుతూ హైదరాబాద్ జంట నగరాల్లోని గొప్ప వారసత్వ నిర్మాణాలలో ఒకటైన కాచిగూడ స్టేషన్ భవనం ముఖభాగాన్ని అత్యాధునిక లైటింగ్‌తో జాతికి అంకితం చేస్తున్న ఈ సందర్భం ఇది చిరస్మరణీయమని ఆయన అన్నారు. లైటింగ్ యొక్క రంగు థీమ్‌లు అద్భుతమైన నిర్మాణ శైలికి అందాన్ని జోడిస్తాయని మరియు నగరాన్ని సందర్శించే రైలు వినియోగదారులు, పర్యాటకుల ప్రశంసలను పొందుతాయని అన్నారు. కాచిగూడ రైల్వే స్టేషన్ హైదరాబాద్ జంట నగరాల్లోని ప్రధాన టెర్మినళ్లలో ఒకటి, ఇది నగరంలోని ఎక్కువ మంది రైలు వినియోగదారులకు సేవలందిస్తోంది. పర్యాటక అనుకూల కార్యక్రమాలలో భాగంగా, కాచిగూడ రైల్వే స్టేషన్ ముఖద్వారాన్ని రూ. 2.23 కోట్ల వ్యయంతో ప్రకాశవంతం చేశారు. ఈ ప్రతిపాదనను పర్యాటక మంత్రిత్వ శాఖ ఆమోదించింది, మొత్తం పనిని దక్షిణ మధ్య రైల్వేలోని హైదరాబాద్ డివిజన్ అమలు చేసింది.



## హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి...

**ఎమ్మెల్యే ముఠాగోపాల్**

సికింద్రాబాద్, జూన్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): పేదలు హెల్త్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని పట్టాభి టవర్స్ లో నెస్టోరియా ఫౌండేషన్, వాసన్ కేర్ అపోలో ఆసుపత్రిలో సంయుక్త ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై ప్రారంభించి మాట్లాడారు. బీదలకు ఉచితంగానే హెల్త్ క్యాంపు ల ద్వారా రోగులను పరీక్షించి మందల పంపిణీ చేస్తారని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, మీడియా ఇన్చార్జ్ ముచ్చ కుర్తి ప్రభాకర్, ఫౌండేషన్ చైర్మన్ వీరలక్ష్మి, గూడూరు శ్రీనివాస్, సి ఎస్ రావు, ఆయకరి రవి, గంగాధర్ రావు, వంశీ రామరాజు, జి ఆర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య.**

వేములవాడ: రాష్ట్రంలో మున్నూరు కాపు సామాజికవర్గం సింహ భాగంలో ఉంది.కాంగ్రెస్ పార్టీ నుండి మున్నూరు కాపు సామాజిక వర్గం నుండి వేములవాడ నియోజక వర్గం నుండి గెలిచిన అది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న మున్నూరు కాపు సామాజిక వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.మరో మూడు మంత్రి పదవులు ఇచ్చే క్రమంలో కాంగ్రెస్ నాయకత్వం ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని ఆయన కోరారు. ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని 33 జిల్లాల్లో ప్రెస్ మీట్ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు.ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్య, వేములవాడ మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షుడు కోయినేని బాలయ్య,జిల్లా కార్యదర్శి,పొంశెట్టి శంకర్,సింగిల్ విండో డైరెక్టర్ తోట రాజు,నాయకులు నామాల పోశెట్టి, బింగి శ్రీనివాస్,సోమినేని మహేష్,





కాళేశ్వరం కమీషన్ విచారణ అనంతరం బిఆర్కే భవన్ మీడియా పాయింట్ వద్ద మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు తో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఇతర బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు,నేతల దృశ్యం. - ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి)

## పోచమ్మ ఆలయ నిర్మాణం పనులు వేగవంతం

**- ఉప్పల్ కార్పొరేటర్ మందముల్ల రజిత పరమేశ్వర్ రెడ్డి**

ఆలయ గర్భగుడి ద్వారానికి పూజలు చేసిన రజితపరమేశ్వర్ రెడ్డి దంపతులు



ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ శాంతినగర్ లోని శ్రీ పోచమ్మ ఆలయ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇప్పటికే కొన్ని పనులు తుది దశకు చేరుకున్నాయన్నారు.ఆలయ నిర్మాణంలో భాగంగా సోమవారం ఆలయ గర్భగుడి ద్వారానికి ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో కన్నయ్య పంతులు,లింగంపల్లి రామకృష్ణ,బకారం లక్ష్మణ్,బోనగిరి దాస్,ఎడ్ల కృష్ణ,కోడికల్ల రఘు,ముక్క, తిక్క ప్రకాష్,ఎడ్ల చెందర్,సల్ల ప్రభాకర్, తుమ్మల దేవి రెడ్డి, గొళ్ళికొండ రమేష్,అల్వాలా భాస్కర్, అలుగుల అనీల్, జనగామ రామకృష్ణ,నోముల సురేష్, విజయ్ కుమార్ గుప్తా, కుశంగళ సతీష్,ఢిల్లీ చంద్ర శేఖర్ రెడ్డి, జీత్తు రెడ్డి,రూతమ్మ , సుశీల,ఇందిరా,నాని చిన్ని,అనిత,విజయ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

# మనిషి దైనందిన జీవితంలో యోగ ఒక భాగం కావాలి

**ప్రతి ఉపాధ్యాయుడు యోగాకు అంబాసిడర్ కావాలి**

**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**



సికింద్రాబాద్, జూన్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): నేటి సమాజంలో మనిషి శారీరక శ్రమ తగ్గి, అన్ని రంగాల్లో సులువైన పద్ధతులు అవలంభించడం ద్వారా శారీరక మానసిక రుగ్మతలు గురవుతూ, అనారోగ్యం బారిన పడుతున్నారని, మనిషి మానసికంగా శారీరకంగా ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండాలంటే యోగా ద్వారా సాధ్యమవుతుందని, యోగా మనిషి దైనందిన జీవిత దినచర్య లో యోగా ఒక భాగం కావాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సూచించారు. సోమవారం కావాడిగుడ లోని సిజిఓ టవర్స్ లో యోగ డే ప్రిపరేటరీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, ట్రామా అధ్యక్షులు మధుసూదనాచారి లు హాజరై మాట్లాడారు. సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ నేడు మనం పెస్టిసైడ్స్ తో కలుషితమైన నీరు, ఆహారం తీసుకుంటున్నామని, గాలి కూడా కలుషితమై పోయి మనుషులు అనారోగ్యాల కు గురై హాస్పిటల్ లో వేలకు వేలు ఖర్చులు చేస్తున్నారని, హాస్పిటల్స్ నయం చేయలేని రోగాలు సైతం యోగా ద్వారా తగ్గించుకోవచ్చన్నారు. యోగ ద్వారా మనిషి శారీరక ఆరోగ్యం, మనస్సు ఏకాగ్రత, మానసిక సమతుల్యం ఏర్పడుతుందని, మనిషి మరణించేంత వరకు యోగా సహాయపడుతుందని చెప్పారు. యోగాను మన జీవితంలో ఒక భాగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు సైతం యోగ తప్పనిసరి చేయాలనీ, పాఠశాలలో సైతం విద్యార్థులు యోగ అవలంబించేలా ప్రయత్నించాలని, అందుకు తగినట్లుగా ప్రతి గురువు యోగాకు అంబాసిడర్ కావాలని సూచించారు. అధిక బరువు ఉన్న జనాభాలో మన దేశం కూడా ఉంది కాబట్టి దేశ ప్రజలు ఆరోగ్యంగా ఉండటానికి ప్రధాని మోడీ ప్రయత్నం చేస్తున్నారని, దానికి అనుగుణంగానే ప్రతి సంవత్సరం యోగ డే ను నిర్వహిస్తున్నారని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భారతీయులు ఎంబసీ లు యోగా దినోత్సవం ను అన్ని దేశాల్లో ఘనంగా నిర్వహించుకుంటున్నారనీ అన్నారు. మనదేశంలో ప్రజలు వయసు తో సంబంధం లేకుండా యోగా ను అలవర్చుకోవాలని సూచించారు. జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒకరోజు ముందుగానే జూన్ 20 న లాల్ బహుదూర్ స్టేడియంలో యోగా డే ను నిర్వహిస్తున్నట్లు, రాష్ట్ర గవర్నర్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, వివిధ రంగాలకు సంబంధించిన ముఖ్య వ్యక్తులు పాల్గొంటారని తెలిపారు. ప్రతి ఒక్కరు పాల్గొనాలని ఆరోగ్యవంతమైన భారత్ కోసం చేతులు కలపాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా అధ్యక్షులు మధుసూదనాచారి, ట్రిస్మా రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అనంతరెడ్డి గౌతమ్ రాజ్, శ్యాంసుందర్ గౌడ్, శివరాత్రి యాదగిరి, యాదగిరి శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, పి ఎల్ శ్రీనివాస్, ట్రస్మా అసోసియేషన్, ప్రైవేట్ కళాశాల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# సికేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

**-గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి**

**-మెనూ ప్రకారం బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలి**

**-పారిశుద్ధ్య నిర్వహణ పటిష్టంగా జరగాలి.**



వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 09: ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు.

వరంగల్ లోని సికేఎం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సోమవారం ఆకస్మికంగా సందర్శించి ఇన్ పేషంట్, ఔట్ పేషంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవల గదులతోపాటు ల్యాబ్ లతో పాటు పలు విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సేవలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని ఐపి, ఓపీ సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలు నవజాత శిశువులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలను అందించాలన్నారు. సాధారణ ప్రసవాలు పెంచాలని అన్నారు.

ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలతో అందుతున్న వైద్యం గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు.

శానిటేషన్ వ్యవస్థ మెరుగుపరచాలని, సెప్టిక్ ట్యాంక్ వేగవంతంగా శుభ్రం చేయాలన్నారు. ఈ సందర్భంగా బాలింత పళ్ళెంలో భోజనాన్ని గమనించిన కలెక్టర్ మెనూ పాటించకపోవడం పై వార్డు ఇంచార్జి స్టాఫ్ నర్స్, ఇంచార్జి డైటీషియన్, కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మెమో జారీ చేయాలని ఆర్ ఎం ఓ ను ఆదేశించారు.

అన్నపూర్ణ భోజనం క్యాంటీన్ ను ఆసుపత్రి బయటకు మార్చాలని ఆస్పత్రి ఇరువైపులా వెంటనే సీసీ కెమెరాలు అమర్చుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి ఆర్ ఎం ఓ లు డాక్టర్ మురళి, డాక్టర్ రమేష్, ఇంచార్జి సూపరింటెండెంట్ డాక్టర్ స్వరూప,డాక్టర్ సృజన, కుమార్ , వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ వద్దిరాజును సన్మానించిన ఇనుగుర్తి అంబేద్కర్ యువజన సంఘం ప్రముఖులు

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి అంబేద్కర్ యువజన సంఘం ప్రముఖులు శాలువాతో సత్కరించారు.ఇనుగుర్తిలో ఈనెల 3వతేదీన రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని నెలకొల్పిన విషయం తెలిసిందే.విగ్రహావిష్కరణ,ఆ తర్వాత జరిగిన సభ విజయవంతమైన నేపథ్యంలో సంఘం అధ్యక్షులు పప్పుల వెంకన్న, గౌరవాధ్యక్షులు గుజ్జునూరి బాబురావు,బేతమల్ల చంద్రయ్య,గుజ్జునూరి వెంకన్న,తమ్మడపల్లి యాదగిరి, కోశాధికారి గోపాన్ దాస్ కృష్ణలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

## ఘనంగా హిందూ సామ్రాజ్య దినోత్సవం



వరంగల్ / నర్సంపేట వాయిస్ టుడే జూన్ 9: నర్సంపేట మదర్స్ ల్యాండ్ స్కూల్ ఆవరణలో సోమవారం హిందూ హృదయ సామ్రాట్ ఛత్రపతి శివాజీ పట్టాభిషేక వార్షికోత్సవం కార్యక్రమం జయప్రదం గా జరిగింది. జైష్టశుద్ధ త్రయోదశి రోజు జరిగిన ఈ కార్యక్రమం లో స్వయం సేవక్, ప్రచారక్ బాధ్యులు యాకయ్య, ప్రముఖ్ సంచాలకులు పాశికంటి రమేష్, ప్రముఖ్ ఐలోని యాకయ్య ముఖ్య అతిథిలుగా పాల్గొని ఛత్రపతి శివాజీ హిందూ ధర్మాన్ని, హిందూ సంస్కృతిని, హిందూ సమాజాన్ని సంరక్షించిన వారిలో అగ్రగణ్యుడుగా పేరుగాంచిన వీరుడు అని 1674 జూన్ 6న రాయఘడ్ కోటలో వేద పఠనాల మధ్య శివాజీని క్షత్రియరాజులందరికీ అధిపతిగా కీర్తిస్తూ 'ఛత్రపతి' అని బిరుదును ప్రదానం చేసారని అన్నారు .శివాజీ 1630 ఫిబ్రవరి 19 వైశాఖ శుక్ల పక్ష తదియనాడు పూణే జిల్లాలోని జున్నార్ పట్టణం దగ్గర శివనేరి కోటలో శహజీ భోస్లే, జిజాభాయి దంపతులకు జన్మించాడనీ ఎన్నో యుద్ధాలు గెలిచి ఛత్రపతి బిరుదు తో కీర్తి పొందడని , ప్రాచీన హిందూ రాజకీయ సంప్రదాయాలను, న్యాయస్థాన సమావేశాలను పునరుద్ధరించాడన్నారు . కోర్టు నిర్వహణలలో పెర్షియన్ భాష కాకుండా మరాఠీ, సంస్కృతం వాడకాన్ని ప్రోత్సహించాడనీ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) కు ఈ దినోత్సవం చాలా ముఖ్యమైందని ,ఆర్.యస్.యస్. సంస్థాగత స్థాయిలో వారు అధికారికంగా జరుపుకునే ఆరు పండుగలలో ఇది ఒకటి. ఇతర ఐదు పండుగలు విజయదశిమి, మకర సంక్రాంతి, ఉగాది, గురుపూర్ణిమ, రక్షాబంధన్ మహోత్సవ్, విజయ పరంపరలో భాగంగా ఈ రోజు వేడుకలు జరుపుకుంటున్నాం అన్నారు కార్యక్రమం లో జిల్లా ప్రచారక్ విష్ణు, ఐలోని సేవ ప్రముఖ్, రమేష్ ప్రిన్సిపాల్, ఎంవీ.కృష్ణ రావు ధర్మ జాగరణ బాధ్యులు రాజనర్సు, శ్రీధర్ కార్యదర్శి బుషంద్ర, రాజు, ఖండ ప్రముఖ్ సదానంద్, అఖండ్ పొడిల రాము పొడిల రాంచంధర్, ప్రముఖ సంస్థల పెద్దలు హిందూ ధర్మ ప్రచారక్ దాస్యం రంగనాధ స్వామి, బిజెపి నాయకులు వినయ్ తదితరులు ఉన్నారు.



## వరంగల్ తూర్పులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మేయర్ మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్

వరంగల్ (వాయిస్ టుడే ) జూన్ 9 : వరంగల్ నగర పరిధి లోని 27 వ డివిజన్ పరిధి లో బల్దియా సాధారణ నిధులు ముప్పై లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సి సి రోడ్డు %డ% డ్రైన్ నిర్మాణ పనులకు 37 వ డివిజన్ లోని బల్దియా ప్రత్యేక నిధులు (ఎస్ డి ఎఫ్) ఇరవై లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న ముదిరాజ్ కమ్యూనిటీ హాల్ బ్యాలెన్స్ పనులను చేపట్టడానికి 38 వ డివిజన్ మధ్య కోట ప్రాంతం లో యాదవ పోచమ్మ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి బల్దియా సాధారణ నిధులు 25లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న నిర్మాణ పనుల తో పాటు బల్దియా సాధారణ నిధులు రూ.17.50 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న సి.సి రోడ్డు నిర్మాణ పనులకు పూర్తి చేయడానికి నగర మేయర్ గుండు సుధారాణి తో కలసి మాజీ ఏమ్మెల్సీ కొండ మురళీధర్ రావు సోమవారం శంకుస్థాపనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్ బైర బోయిన ఉమా దామోదర్ యాదవ్ భోగి సువర్ణ సురేష్ బసవరాజు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ వర్కర్ ఎర్ర రాములు మృతి



తొర్రూరు, జూన్ 9 వాయిస్ టుడే: మున్సిపల్ శానిటేషన్ వర్కర్ ఎర్ర రాములు మృతి చెందగా సోమవారం తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము దేవేందర్ ఎర్ర రాములు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్ర రాములు కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశానన్నారు. ఆయన ఆయనకు మున్సిపాలిటీ నుండి రావాల్సిన ఈపీఎఫ్ అమౌంట్ వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. అంతేకాకుండా శానిటేషన్ వర్కర్ల యొక్క ఇన్సూరెన్స్ సైతం అందరితో కట్టిచ్చే విధంగా ప్రోత్సహిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య. మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు వెంకట్రాం నరసయ్య. శంకర్. ప్రసాద్. నరేష్. కరెంట్ సోమయ్య. వెంకన్న. శ్యామ్. యాకయ్య. బిక్షపతి. తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య..**

**అర్జీలను స్వీకరించిన కలెక్టర్, జిల్లా అధికారులు**

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు సత్వర పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజలు అందించిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, భూ రికార్డులు సర్వే, విద్యుత్, మున్సిపల్, విద్య, సాగునీటిపారుదల, మెప్మా, వైద్య ఆరోగ్య, కుడా, ఉపాధి కల్పన, తదితర శాఖలకు సంబంధించి 137 అర్జీలను ప్రజలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లతో పేదోడి సొంతింటి కలను నెరవేరుస్తున్నాం

**- భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్**

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- పేదోడు కలలుగన్న సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందని బర్రె జహంగీర్ భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ అన్నారు. సోమవారం భువనగిరి మున్సిపాల్టీ పరిధిలోని వివిధ వార్డులకు చెందిన లబ్ధిదారురాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, అధికారులు పేదల ఇంటి వద్దకే వచ్చే ఇళ్లను మంజూరు చేస్తున్నారని చెప్పారు. స్థానిక భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి సహకారంతో నేడు పేదోడి కళ్లా సాకారమవుతుందని అదేవిధంగా మేము చెప్పగానే నేను ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డుకు అభివృద్ధి విషయంలో బ్రహ్మంగారి గుడి నుండి సీతానగర్ వరకు పెద్ద మురికి కాలువకు 30 లక్షల రూపాయలు నిధులు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగిందని, జంకన్నగూడెం సీతానగర్ లో భవిష్యత్తులో నీటి ఇబ్బందులు రాకుండా మంచినీటి పైపులైన్ నిర్మాణం ఎన్నో సంవత్సరాలుగా ఉన్నటువంటి కరెంటు పోల్లు విరిగిపోయే ప్రమాదంలో ఉన్నటువంటి వాటిని నూతన పోలు ఏర్పాటు చేసి అదనంగా ట్రాన్స్ ఫారములు ఏర్పాటు చేయించడం జరిగిందని భువనగిరి అభివృద్ధి కోసం కూడా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా, హెచ్ఎండి ద్వారా నిధులు తీసుకొచ్చి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కుంభం అనీల్ కుమార్ రెడ్డి కి భువనగిరి ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఉడత రమేష్, గోపే శివ కుమార్, కూర శివకుమార్, చందుపట్ల విశ్వేశ్వరరావు, కూర నాగేందర్,ఉట్కూరి భరత్ గౌడ్,ఎండి షఫీఖాన్,రాసామళ్ళ రవి, లబ్ధిధారులు బీరకాయల అనిత,సుధ,ఉమా పాల్గొన్నారు.



## అభివృద్ధిలో చిల్కానగర్ డివిజన్‌ను నెంబర్ వన్ డివిజన్‌గా తీర్చిదిద్దుతాం

**:- చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల**

**న్యూ రాంనగర్ లో 12 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ బన్నాల**

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ మెంబర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ న్యూ రాంనగర్ కాలనీలో సుమారు 12 లక్షల వ్యయంతో నిర్వహిస్తున్న సిసి రోడ్డు పనులను జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి ఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి పర్యవేక్షించడం జరిగింది. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ సి సి రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యత తప్పక పాటించే విధంగా అధికారులు అనునిత్యం పర్యవేక్షించాలని, ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్వరతగతిన రోడ్డు నిర్మాణం పనులు చేపట్టే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించడం జరిగింది. చిల్కానగర్ డివిజన్ కు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి నిధుల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు సమకూర్చే విషయంలో చిల్కానగర్ డివిజన్ కు పెద్ద పీఠం వేస్తున్నందుకు వారికి కార్పొరేటర్ గీతా ప్రవీణ్ ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. సిసి రోడ్డు వేయిస్తానని చెప్పి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ కి న్యూరామ్ నగర్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు డీఈ వెన్నెల గౌడ్, ఏఈ రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ ,టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాణాల నారాయణరెడ్డి, కోకొండ జగన్, శ్యామ్, న్యూ రాంనగర్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బలరాం, ప్రధాన కార్యదర్శి నవీన్, సిద్దయ్య ప్రభాకర్, జ్ఞానేశ్వర్, మొదలగువారు పాల్గోన్నారు.



## ర్యాంకులు సాధించిన విద్యార్థులకు సన్మానం

తొర్రూరు, జూన్ 9 వాయిస్ టుడే : స్వామి వివేకానంద టీచర్స్ కోపరేటివ్ యూనియన్ (ఎస్వీటీసియు) ఆధ్వర్యంలో విద్యార్థులు గత సంవత్సరం జాతీయ స్థాయిలో ఐఐటి,నీట్ మరియు ఎంసెట్ లలో ఉత్తమైన ర్యాంకులు సాధించి వివిధ కళాశాలలో సీట్లు పొందిన సందర్భంగా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు షేక్ దర్గా హుస్సేన్ మాట్లాడుతూ పట్టుదలతో స్వామి వివేకానంద వారి శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుందనే నినాదాన్ని మదిలో ఉంచుకొని ఉన్న స్థాయిలో ఉద్యోగాలలో స్థిరపడాలని దాని ఆధారంగా కుటుంబంతోపాటు సమాజ సేవకు పాటుపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్విటి సియు సభ్యులు సీట్లు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఇల్లందుల శ్రీనివాస్,కోశాధికారి కస్తూరి నరేష్, ఎండి హాఫిజర్, ఎండి నూరుద్దీన్, వేముల ప్రకాష్,యాకూబ్ పాషా, రంజాన్, నెట్టే శేఖర్, తుమ్మల ఫణింద్ర,జ్యోతి, నాగు మీరా పాల్గొన్నారు.



## ఖమ్మం జిల్లా ఎడ్యుకేషనల్ సెల్ ప్రెసిడెంట్గా కృష్ణకు నియామక పత్రం ఇచ్చిన అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్ టీం సభ్యులు

తొర్రూరు, జూన్ 9 వాయిస్ టుడే : సోమవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్,చేతులు మీదుగా పి కృష్ణ ఖమ్మం జిల్లా ఎడ్యుకేషనల్ సెల్ ప్రెసిడెంట్ నియమిస్తూ పత్రికా ప్రకటన తెలిపి ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది, సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు కాలేజీ యాజమాన్యాలు అధిక ఫీజులు వంటి విషయాలపై స్పందిస్తూ విద్యార్థులకు న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ నాకు అవకాశం ఇచ్చిన అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్కు సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ మెంబర్ దేశగాని అశోక్ గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్ పల్లెర్ల రమేష్, ఖమ్మంపాటి రాంబాబు, బికె వీరయ్య, కుమారు పాల్గొన్నారు.



## అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలి

### ప్రజావాణి లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

### మొత్తం 134 దరఖాస్తుల రాక

వాయిస్ టుడే ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల జిల్లా: ప్రజావాణిలో వచ్చే అర్జీలకు సకాలంలో పరిష్కారం చూపాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియం లో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అర్జీలు తీసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రెవెన్యూ శాఖకు 51, హౌసింగ్ 32, ఏడీ ఎస్ఎల్ ఏ, డీఈఓ కు 7 చొప్పున, డిఆర్డీఓకు 6, జిల్లా సంక్షేమ అధికారి 5, జిల్లా పౌర సరఫరాల అధికారి, ఎస్సీ కార్పొరేషన్, ఉపాధి కల్పన శాఖకు మూడు చొప్పున, సిరిసిల్ల మున్సిపల్, ఎంపీడీఓ బోయినపల్లి కి రెండు చొప్పున ఎస్పీ, ఎస్డీసీ, నీటి పారుదల శాఖ, సెస్, ఎక్సైజ్ శాఖ, మిషన్ భగీరథ, ఎల్డీఎం, ఏడీ హ్యాండ్ లూమ్స్, సీపీఓ కి ఒకటి చొప్పున దరఖాస్తులు మొత్తం 134 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ప్రజావాణిలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డీఆర్డీఓ శేషాద్రి, ఆయా శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ రాజన్నను దర్శించుకున్న కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారిని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా మాజీ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ సోమవారం దర్శించుకున్నారు. వారి వెంట జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు వేములవాడ బీజేపీ నియోజకవర్గ నాయకులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది.



## సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు గొప్ప వరం

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వాయిస్ టుడే ప్రతినిధి, కోనరావుపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: సీఎంఆర్ఎఫ్ పథకం పేద ప్రజలకు గొప్ప వరమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో అర్హులైన 56 మంది లబ్ధిదారులకు 18 లక్షల 37 వేల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్గా మారిందని అన్నారు. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని అన్నారు. మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కోట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.

# ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

### విప్లవకారులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలి

### కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటన చేయాలి

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



ఉమ్మడి వరంగల్, వాయిస్ టుడే: కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసులపై జరుగుతున్న దాడులను వెంటనే నిలిపివేసి, శాంతి చర్చలను సుముఖంగా ఉన్న మావోయిస్టులతో చర్చలను జరపాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో 'శాంతి చర్చలు-విద్యార్థుల బాధ్యత' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సీపీఐ (మావోయిస్ట్) పార్టీ శాంతి చర్చల పేరిట పలు దఫాలుగా ప్రకటనలు విడుదల చేసినా కేంద్ర ప్రభుత్వం చర్చలకు సానుకూలత చూపకపోవడంతో సమాజంలో ఉన్న ప్రజల పాత్రపై మేధావులు, విద్యార్థి సంఘాలు చర్చించాయి. డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశం అయిన భారతదేశం శాంతిని కోరుకుంటుందన్నారు. మావోయిస్టులు చర్చలకు సానుకూలంగా ఉన్నా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం సరికాదన్నారు. శాంతి చర్చలకు సానుకూల వాతావరణం ఏర్పడడానికి ముందుగా కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటన చేయాలని ఎమ్మెల్యే నాయిని డిమాండ్ చేశారు. పౌరహక్కుల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు రమేష్ చందర్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో విప్లవకారులను చంపడానికి వెళ్తున్న పోలీసులు, పారా మిలటరీ బలగాలు ఏకపక్షంగా కాల్పులు జరుపుతున్నాయన్నారు. కనీసం విప్లవ కారుల శవాలను కూడా వారి కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా, అమరుల కుటుంబ సభ్యుల పట్ల బీజేపీ ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తోందన్నారు. అలాగే వీసీకే పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జిలకర శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని ఉల్లంఘించే హక్కు ఏ ప్రభుత్వానికి లేదన్నారు. భారత్ బచావో రాష్ట్ర నాయకులు వెంగల్ రెడ్డి మాట్లాడుతూ మావోయిస్టులు చర్చలకు సిద్ధం అని ప్రకటిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోవడం రాజ్యాంగ వ్యతిరేకమే అన్నారు. సీపీఐ (ఎంఎల్) న్యూ డెమొక్రసీ రాష్ట్ర నాయకులు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ తో ఆదివాసుల హక్కులు ప్రమాదంలో పడ్డాయన్నారు. ప్రజల జీవించే హక్కుపైన కేంద్ర ప్రభుత్వం దాడి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విరసం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కుమారస్వామి, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కార్యదర్శి కుమారస్వామి, పీస్ కమిటీ రాష్ట్ర నాయకులు సాధిక్ అలీ, అభ్యుదయ రచయితల సంఘం నాయకులు శంకర్ నారాయణ మార్స్, సైంటిఫిక్ స్టడీ ఫోరం రాష్ట్ర కన్వీనర్ చార్వక, పీడీఎస్ యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేశ్, టీఎస్ డీఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ క్రాంతికుమార్, బీఎస్ఎఫ్ కేయూ అధ్యక్షులు శివ, టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి జున్ను రాజు, తెలంగాణ స్టూడెంట్స్ ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్, ఏఐడీఎస్ కేయూ అధ్యక్షులు మధు, ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సనత్ జై సూర్య, డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, బీఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొట్ల మనోహర్, యువ రచయితల సంఘం నాయకులు హథిరాం, పలు సంఘాల నాయకులు, ప్రజాస్వామ్యకవాదులు మేధావులు, విద్యార్థి సంఘ నాయకులు, యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.



## సామాజిక న్యాయానికి పర్యాయపదం కాంగ్రెస్ పార్టీ: బుర్ర రవితేజ గౌడ్

వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/ రాజన్న సిరిసిల్ల జిల్లా: కాంగ్రెస్ పార్టీ నిన్న ముగ్గురు కొత్త మంత్రులను కాబినెట్ లోకి తీసుకున్న విషయం పట్ల హర్షభావం వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్ర రవితేజ గౌడ్.... ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు పెద్దపీట వేసిందని పేర్కొన్నారు, ఉపముఖ్యమంత్రి , స్పీకర్ సహా ముగ్గురు మంత్రులున్నారు, గత ప్రభుత్వం దళితులను మోసం చేసిందన్నారు. మరో మూడు మంత్రి పదవుల్లో మున్నూరు కాపు సామాజిక వర్గానికి కూడా అవకాశం లభిస్తుందని వేములవాడ నియోజకవర్గ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కుమారుడు కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా కావున , వారిని బలంగా ఎదుర్కొనేందుకు మంత్రి పదవి, కేకే మహేందర్ గారికి ఎమ్మెల్సీ పదవి ఇస్తే బాగుంటుందని నియోజకవర్గ కార్యకర్తలు కోరుకుంటున్నారని అన్నారు. గతంలో ఇందిరమ్మ ఇళ్లు %ంటీ% హయాంలో ఇస్తే మళ్ళీ కాంగ్రెస్ వచ్చాకే పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని అన్నారు. రాష్ట్రంలో రాజన్న జిల్లాకే అత్యధిక ఇందిరమ్మ ఇళ్ళు శాంక్షన్ అవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఆది శ్రీనన్న అత్యధిక సంఖ్యలో %జవీ=ఖీ% నిధులు తెస్తున్నారని తెలిపారు. దొడ్డు బియ్యం బదులు ప్రతి ఇంటికి నేడు సన్న బియ్యం ఇస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. రానున్న రోజుల్లో మరింత సంక్షేమ పథకాలను ప్రజలకి అందిస్తుందని, ప్రజా ప్రభుత్వానికి ప్రజలు మద్దతుగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడిశెట్టి విశాల్, కవ్వంపెల్లి నరేశ్, సన్నీ, సోఫియాన్, జీవన్లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుడు పొలాస రాజేశం మృతి



వాయిస్ టుడే ప్రతినిధి, వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ పట్టణానికి చెందిన పొలాస (వంటల) రాజేశం సోమవారం రోజు సాయంత్రం గుండెపోటుతో మృతి చెందారు. వేములవాడ పట్టణంలో ఏ కార్యక్రమాలు జరిగినా వంటలు చేసే వ్యక్తిగా గత 25 సంవత్సరాల నుండి గుర్తింపు పొందినారు. తెలంగాణ ఉద్యమ సమయంలో దివ్యాంగుడైనప్పటికీ తన వాహనానికి గులాబీ జెండాను కట్టి, తెలంగాణ రాష్ట్రం సిద్ధించే వరకు తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించి, ఎన్నోమార్లు అరెస్టయి, చివరకు 15 రోజులు కరీంనగర్ లో జైలు శిక్ష అనుభవించి తెలంగాణ ఉద్యమ వీరునిగా, వంటల వల్లభునిగా వేములవాడ పట్టణంలో పేరు కొని తెచ్చుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావుకు, ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్నకు, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులకు, తన వంటల రుచిని చూపించి హౌరా అనిపించుకున్నాడు. ప్రజాయుద్ధ నౌక గద్దర్ అన్న వేములవాడ ప్రాంతంలో పర్యటిస్తే వంటల రాజేశం చేతి రుచిని ఆస్వాదించేవారు. చాలా కాలం పాటు టీఆర్ఎస్ పార్టీలో కొనసాగాడు. వేములవాడ పట్టణంలో ఎంతో సుపరిచితుడు అయిన రాజేశం గుండెపోటుతో మృతి చెందడం పట్ల పలువురు రాజకీయ నాయకులు, స్నేహితులు, సన్నిహితులు అతడి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పొలాస రాజేశం కు భార్య, ఇద్దరు కుమారులు కలరు.

## ప్రజా ప్రభుత్వంలో పేదలకు సొంతింటి కల సాకారం

### - సుంకరి రమేష్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు



జమ్మికుంట జూన్ 9 (వాయిస్ టుడే): ప్రజా ప్రభుత్వం లో పేదవారి సొంత ఇంటి కల సాకారం అయిందని సోమవారం రోజు జమ్మికుంట మున్సిపాలిటీలోని 8వ వార్డు 22వ వార్డు లలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్ మరియు కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్నారు , ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్ కి, దుద్దిల్ల శ్రీధర్ బాబు కి మరియు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఒడితల ప్రణవ్ కి జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పక్షాన ధన్యవాదాలు తెలియజేయజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి , పట్టణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పొనగంటి మల్లయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండి సజ్జు, చెంచల శ్రీనివాస్, మొలుగూరి రమేష్, యాట్ల అశోక్, పాతకాల ప్రవీణ్, రాజకుమార్, గుల్లి ప్రతాప్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యేను కలిసిన రజక కుల సంఘ సభ్యులు

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 9 : బోయిన్పల్లి మండల కేంద్రానికి చెందిన రజక సంఘం సభ్యులు ఏఎంసీ చైర్మన్ బోయినీ ఎల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను కరీంనగర్ లోని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. బోయిన్పల్లి మండల కేంద్రంలో తమకు ఉన్న భూమిలో రజక కమ్యూనిటీ భవనం, మాదేలయ్య ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. తమకు సమావేశాలైన ఇతరత్ర కార్యక్రమాలు జరుపుకుందామా అనుకున్న నిలువ నీడ లేకపోవడంతో గత ప్రభుత్వంకు ఎన్నిసార్లు విన్నవించుకున్న స్పందించలేదని అన్నారు. ఆలయనిర్మాణానికి కమిటీ హాల్ కు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ను కోరగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హామీ ఇచ్చినట్లు రజక సంఘం సభ్యులు తెలిపారు.

# గంభీరావుపేటలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు మరియు వికాసిత్ కృషి సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలు



వాయిస్ టుడే ప్రతినిధి, గంభీరావుపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తల మరియు కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో సోమవారం నాడు గంభీరావుపేట మండలం, గంభీరావుపేట గ్రామ రైతు వేదిక నందు శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయాధికారులు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు మరియు వికాసిత్ కృషి సంకల్ప అభియాన్ అనే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సుస్థిర వ్యవసాయంలో భాగంగా మట్టి పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం, యూరియా వాడకాన్ని ఎలా తగ్గించుకోవచ్చు, సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించడం, పచ్చి రొట్ట , పశువుల ఎరువు వాడకం, బిందు సేద్యం, రిషీయులను ఎలా భద్రపరుకోవాలి వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యం తో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమాను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించడం జరిగింది. దీనిలో భాగంగా సోమవారం నాడు కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట, వ్యవసాయ కళాశాల, జిల్లెల్ల శాస్త్రవేత్తలు %డ% వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గంభీరావుపేట గ్రామం లో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. అరుణ్ బాబు, డా.జి. ప్రియదర్శిని, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట నుండి డా. జి.ప్రభాకర్, డా. ఎమ్. మహేష్, మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్, ఉద్యానవన అధికారి సి. హెచ్. లోకేష్, వ్యవసాయ విస్తరణాధికారులు సాయితేజ, ప్రవీణ్, ముకుందరావు, ఆయిలపామ్ క్లస్టర్ ఇంచార్జి డి. హరీష్, మార్కెట్ డైరెక్టర్ కోటలింగం, వ్యవసాయ కోర్సును అభ్యసిస్తున్న విద్యార్థులు సిద్ధార్థ్ రెడ్డి, ప్రజ్ఞ , రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమ పథకాలు అందించడంలో పేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదు: సీపీఐ

**ఎంపీడీవో కార్యాలయం ఎదుట సీపీఐ నాయకుల ధర్నా**

**పోలీసులతో వాగ్వివాదం.. తోపులాట, పలువురి అరెస్ట్**




చిగురుమామిడి, జూన్ 9 (వాయిస్ టుడే): ఇందిరమ్మ ఇళ్లు ఎంపిక, రాజీవ్ యువ వికాస పథకం లబ్ధిదారుల ఎంపికలో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక జరగలేదని అధికారులు, కాంగ్రెస్ నాయకులతో కుమ్మక్కై అనర్హులను ఎంపిక చేయడం జరిగిందని ఆరోపిస్తూ సీపీఐ మండల శాఖ ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట బైఠాయించి, సీపీఐ నాయకులు సోమవారం ధర్నా చేపట్టారు. ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయం చేరుకొని కార్యాలయం తలుపులు తెరవకుండా నాయకులు ముట్టడించారు. చాలా గ్రామాల్లో అర్హులైన నిరుపేదలకు ఇల్లు మంజూరు కాలేదని, కాంగ్రెస్ నాయకులు ఎంపీడీవోతో కలిసి అనర్హులను ఎంపిక చేయడం జరిగిందని సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి తెలిపారు.

ఈ ముట్టడికి సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను పేదలకు అందించే క్రమంలో అర్హులైన నిరుపేదలకు అన్యాయం చేస్తే సహించేది లేదని, ఇందిరమ్మ ఇండ్ల పథకంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగాప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లబ్దిదారుల ఎంపికలో జిల్లా వ్యాప్తంగా అనేక అవతకవలు చోటు చేసుకున్నాయని శ్రీనివాస్ ఆరోపించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకం లబ్ధిదారుల ఎంపికలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంపీడీవో వైఖరి పై జిల్లా స్థాయి అధికారులు సమగ్రమైన విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. చిగురుమామిడి మండలంలో పూర్తిగా అధికార పార్టీ కాంగ్రెస్ కనుసన్నల్లోనే లబ్దిదారుల ఎంపిక జరగడంతో అర్హులైన వారికి తీవ్ర అన్యాయం జరుగుతోందని, అర్హులైన వారిని ఎంపిక చేయాల్సిన చిగురుమామిడి ఎంపిడీవో తన చాంబర్ లో అర్ధరాత్రి వరకు కాంగ్రెస్ నాయకులను కూర్చోబెట్టుకుని లబ్దిదారులను ఎంపిక చేయడం వివాదాస్పదమైందని, ఎంపిడీవో స్థాయి అధికారి ఓ కాంగ్రెస్ కార్యకర్తలాగా వ్యవహరించడం సిగ్గుచేటని, లబ్దిదారుల ఎంపికలో గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలు వేసినా అధికారులు కూడా వారి విధులు సక్రమంగా నిర్వహించలేదని, ప్రత్యేక అధికారి ఉన్నప్పటికీ లబ్దిదారుల ఎంపిక విషయంలో కాంగ్రెస్ నాయకుల మితిమీరిన జోక్యంతో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు అంతటా నెలకొన్నాయని శ్రీనివాస్ ఆరోపించారు. గత బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో డబుల్ బెడ్ రూం పథకం పేరిట ఊరించినప్పటికీ ఒక్క ఇల్లు ఇవ్వలేదన్నారు. జిల్లాలో కొన్ని చోట్ల డబుల్ బెడ్ రూంలు ఇండ్లు నిర్మించినా పేదలకు ఇవ్వని పరిస్థితి ఉందన్నారు. పదేళ్ల పాటు పేదల సొంతింటి కల నెరవేలేక పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సొంతింటి కళ నెరవేరుతుందనుకుంటే అర్హులకు అందకపోవడం బాధాకరమని, ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతో స్నేహపూర్వకంగా కొనసాగుతున్నప్పటికీ పేద ప్రజలకు అన్యాయం జరిగితే సిపిఐ చూస్తూ ఊరుకోదని, పేదల పక్షాన అండగా నిలిచి సర్కారు మెడలు వంచేలా మిలిటెంట్ పోరాటాలకు సీపీఐ సిద్ధమవుతుందని శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, బోయిని అశోక్, గూడెం లక్ష్మి, మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, అందె చిన్న స్వామి, మావురపు రాజు, తేరాల సత్యనారాయణ, బామండ్లపెల్లి యుగేందర్, సీపీఐ మండల సహాయ కార్యదర్శి బూడిద సదాశివ, పైడిపల్లి వెంకటేష్, మాజీ సర్పంచులు గోలి బాపురెడ్డి, కోమటిరెడ్డి, జయపాల్ రెడ్డి, గ్రామ శాఖ కార్యదర్శిలు ఎలగందుల రాజు, కయ్యం తిరుపతి, మంద ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సర్కారు బడుల్లో చదివిస్తేనే పిల్లలకు బంగారు భవిత

**తల్లిదండ్రుల ఆలోచన విధానంలో మార్పు రావాలి**

**ప్రభుత్వ ఉపాధ్యాయుల మేధాశక్తిని ప్రభుత్వం కల్పిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**నూతనంగా చేరిన పదిమంది విద్యార్థులకు స్కూలు బ్యాగులు పంపిణీ చేసిన సుడా చైర్మన్**



కరీంనగర్ రూరల్,జూన్ 09(వాయిస్ టుడే): సర్కారు బడుల్లో చదివే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని పోటీ పరీక్షల్లో ర్యాంకులు సాధించిన ఉపాధ్యాయుల సమక్షంలో విద్యను అభ్యసించే అవకాశం ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉంటుందన్న విషయం తల్లిదండ్రులు గ్రహించాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్వంత ప్రచార వాహనంతో ప్రచారం చేస్తూ ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరిస్తూ కొత్తగా చేరిన పది మంది విద్యార్థులకు ప్రోత్సాహకంగా స్కూల్ బ్యాగులు స్వయంగా పంపిణీ చేశారు.శాంతినగర్ లో జిల్లా విద్యాధికారి మొండయ్యతో కలిసి అధికారులు స్థానికులు తల్లిదండ్రులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సుడా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రాధాన్యతను తల్లిదండ్రులు గుర్తించాలని ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన మేధావులు అన్ని రంగాలకు చెందిన వారు ఎక్కువ శాతం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారే అని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టామని రాబోయే రోజుల్లో ఇంకా మెరుగైన సౌకర్యాలు ఈ ప్రభుత్వం కల్పిస్తుందని నరేందర్ రెడ్డి అన్నారు. చింతకుంట శాంతినగర్ గాంధీనగర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పలు సమస్యలను నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన నరేందర్ రెడ్డి బాత్రూంలు వంటశాలల లాంటి సమస్యలు సుడా నిధులతో పరిష్కరిస్తామని క్లాస్ రూంలు,ప్రహరీ గోడకు సంభందించి కలెక్టర్ తో చర్చించి పరిష్కరిస్తానని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు ఈ నెల 19 వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రాంతాలలో కొనసాగిస్తామని నరేందర్ రెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆనందం, ప్రధానోపాధ్యాయులు స్థానిక నాయకులు మడుపు మోహన్,శ్రవణ్ నాయక్, లక్ష్మీనారాయణ,అనిల్ కుమార్,సుజాత,నిర్మల,రంగానాయక్, సత్యం గౌడ్,అజీమ్ నూర్,జమీర్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంట పాఠశాలలో విద్యావాహిని ప్రచార రథం ప్రారంభం




ఇల్లందకుంట జూన్ 9 (వాయిస్ టుడే): సోమవారం రోజు ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యావాహిని ప్రచార రతాన్ని ఇల్లందకుంట మండల విద్యాధికారి కే. రాములు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. గోపి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కె. రాములు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చేరాలని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తున్నామని ప్రతి విద్యార్థికి రెండు జతల దుస్తులు, షూస్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, ఆధునాతనమైనటువంటి డిజిటల్ బోర్డులపై విద్య బోధన అందిస్తున్నామని, అనుభవజ్ఞులైన, శిక్షణ పొందినటువంటి ఉపాధ్యాయులు బోధిస్తున్నారని, మా పాఠశాలలో కంప్యూటర్ విద్య, సైన్స్ ల్యాబ్ మరియు బాలికల ఆత్మ రక్షణ కొరకై కరాటే శిక్షణ ఇప్పిస్తున్నామని అలాగే ఇల్లంతకుంట పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు 50 మందికి గాను 50 మంది ఉత్తీర్ణత సాధించి 100% ఉత్తీర్ణులయ్యారని ఈ పాఠశాల నుండి మండల స్థాయి జిల్లా స్థాయి గణిత ప్రతిభ పోటీలకు మరియు సైన్స్ ప్రతిభ పోటీలకు హాజరై చక్కటి ప్రతిభను కనబరిచి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను తీసుకున్నారని తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయ ప్రకాష్ మాట్లాడుతూ మా పాఠశాల పీఎం శ్రీ పాఠశాలగా గత సంవత్సరం ఎంపిక అయినదని అటల్ టింకరింగ్ సైన్స్ ల్యాబ్ మరియు ప్రతి తరగతులు ఐఎఫ్పి ఇంట్రాక్టివ్ ప్లాంట్ పానల్ బోర్డ్ పై విద్యాబోధన చేయుచున్నామని మా పాఠశాలలో అధినాతనమైనటువంటి కంప్యూటర్ విద్య మరియు ప్రతి విద్యార్థికి ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్, మధ్యాహ్న భోజనము, చక్కటి ఆట స్థలము, సాంస్కృతిక కార్యక్రమాలు, పిఎం శ్రీ లో భాగంగా ఎక్స్పోజర్ విజిట్, ఫీల్డ్ ట్రిప్స్, విజ్ఞాన విహార యాత్ర కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని ఈ సంవత్సరంలో పదవ తరగతి విద్యార్థులు 50 మంది పరీక్ష రాయగా 50 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి ఇల్లంతకుంట మండలంలో ప్రథమ స్థానాన్ని పొందడం జరిగిందని మా విద్యార్థులు గణిత ప్రతిభ పోటీలు సైన్స్ ప్రతిభ పోటీలు ఆంగ్ల ప్రతిభ పోటీలు జిల్లా స్థాయి మరియు రాష్ట్రస్థాయి వరకు కూడా వెళ్లి పాల్గొనడం జరిగిందని అలాగే ఈ సంవత్సరం ఎన్ఎంఎంఎస్ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని వీరికి ప్రతి సంవత్సరం 12 వేల రూపాయల చొప్పున స్కాలర్షిప్ వస్తుందని తెలియజేశారు. మా పాఠశాలలో అనుభవధ్యులైనటువంటి ఉపాధ్యాయులచే బోధన అందిస్తున్నామని మా పాఠశాల ఇల్లంతకుంటలో విద్యార్థులందరినీ చేర్పించగలరని తెలియజేశారు. మాజీ ఎంపీటీసీ రామ్ స్వరన్ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఇల్లంతకుంట పాఠశాలకు మంచి పేరు ఉందని అలాగే ప్రస్తుతం ఉన్నటువంటి ఉపాధ్యాయ బృందం విద్యను బోధించడంలో చక్కటి కృషి చేస్తున్నారని ఈ సంవత్సరం 100% ఉత్తీర్ణత సాధించి మండలంలో మంచి పేరు తీసుకురావడం జరిగిందని కావున గ్రామంలోని మరియు పరిసర ప్రాంతాల గ్రామస్తులు వారి పిల్లలను ఇల్లందకుంట పాఠశాలలోనే చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ఈ విద్యా వాహిని ప్రచారరత ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండల విద్యాధికారి కే. రాములు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. జయప్రకాష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. గోపి, గ్రామ నాయకులు సురేందర్ రెడ్డి, రామ్ స్వరణ్ రెడ్డి, ఉపాధ్యాయులు సిహెచ్. వేణు, కే. సత్యం, ఎం. సమ్మిరెడ్డి, అన్నపూర్ణ , సిహెచ్. రామకృష్ణ, ఎం. సుధాకర్ , కే. శంకర్, ఎం. ఐలయ్య, కే. సురేష్, పరమేష్, వీరస్వామి, వరలక్ష్మి, సతీష్, మరియు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.




## సబ్ జూనియర్ హాకీ టోర్నీలో కరీంనగర్ జిల్లాకి ప్రాతినిధ్యం

హుజురాబాద్ జూన్ 9 (వాయిస్ టుడే): ఆదిలాబాద్‌లో సోమవారం నుండి ఈ నెల 11వ తేదీ వరకు జరుగుతున్న రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ హాకీ టోర్నమెంట్‌లో కరీంనగర్ జిల్లా తరఫున హాకీ క్రీడాకారులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ సెక్రెటరీ తారక్ హైమద్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బండా శ్రీనివాస్, మాట్లాడుతూ,మా జిల్లా నుంచి ఎంపికైన యువ ఆటగాళ్లు ప్రతిభను చాటుకుని జిల్లా ఖ్యాతిని మరింతగా పెంచుతారనే ఆశాభావం ఉన్నది. రాష్ట్ర స్థాయిలో మెరుగైన ఫలితాలు సాధించి జాతీయ స్థాయికి అర్హత పొందాలని ఆకాంక్షిస్తున్నాం అని తెలిపారు.

**టోర్నమెంట్ కోసం కరీంనగర్ జిల్లా నుంచి ఎంపికైన జట్టు సభ్యులు**

కృతిక్ పటేల్, చిన్నవేని అఖిల్,వినీల్ కుమార్, కొండపాక రిత్విక్, జయంత్,రామ్ చరణ్, కిషోర్, మొహమ్మద్ అవాన్, దుర్గరాజు, సర్దార్ అశ్మీత్ సింగ్, సర్దార్ కరణ్‌రాజ్ సింగ్,శ్రీరామ్ (కెప్టెన్), సాయి విఘ్నేష్, సోని అశుతోష్, హర్షిత్, తల్లపెల్లి సైనాథ్, తమ్మిశెట్టి శశాంక్, హర్విందర్ సింగ్, తల్లపెల్లి విష్వక్సేన్.ఈ యువ క్రీడాకారులకు జిల్లాలోని క్రీడాభిమానుల నుంచి అభినందనలు తెలిపారు.




## అనుమతి పత్రాలు లేని ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 9: రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కొదురుపాక గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ తో అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారని రెవెన్యూ ఇన్స్పెక్టర్ మనోజ్ కు సమాచారం అందడంతో హుటాహుటిన గ్రామంలో తన సిబ్బందితో కలిసి ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని పత్రాలను అడగగా ఓనర్ ఎలాంటి అనుమతి పత్రాలు చూపించకపోవడంతో ఇసుక ట్రాక్టర్ ను మండల తాహశీల్దార్ కార్యాలయానికి పంపించి జరిమానా విధించినట్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ మనోజ్ తెలిపారు.

## అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 9 : అర్హులైన అతిధి ఆధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు కస్తూర్బా గాంధీ స్పెషల్ ఆఫీసర్ లింగవ్వ తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో 2025 26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ బైపిసి మరియు మెడికల్ లాబోరేటరీ టెక్నాలజీ ఆంగ్ల మధ్యమంలో కోర్సులు ప్రారంభించడం జరిగిందనీ సంబంధిత సబ్జెక్టులలో పీజీతోపాటు బీఈడీ పూర్తి చేసి ఉన్న అధ్యాపకులు దరఖాస్తు చేసుకోవాలని స్పెషల్ ఆఫీసర్ లింగవ్వ ఒక ప్రకటనలో తెలిపారు ఆసక్తి గల అభ్యర్థులు 11వ తేదీ సాయంత్రం నాలుగు గంటల లోపు దరఖాస్తులు మండల కేంద్రంలో గల బోయినపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇవ్వగలరని తెలిపారు

## బీసీ బాలుర వసతి గృహ కి ఆకస్మిక తనిఖీ చేసిన మహాత్మ జ్యోతిబాపూలే జాయింట్ సెక్రటరీ శ్యామ్ ప్రసాద్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూన్ 9: వేములవాడ లో బీసీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన మహాత్మ జ్యోతిబాపూలే జాయింట్ సెక్రటరీ శ్యాంప్రసాద్ ఈ సందర్భంగా పాఠశాలలో మౌలిక వసతులను పరిశీలించారు. కిచెన్ , నీటి పంపు, యూనిఫాం లను పరిశీలించారు. ఈ సందర్భంగా శ్యాంప్రసాద్ మాట్లాడుతూ 2025 26 విద్యా సంవత్సరంలో సంవత్సరంలో హాస్టల్ ప్రారంభం అయ్యేసరికి అన్ని వసతులతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

## గ్లోబల్ యూత్ సమ్మిట్ 2025లో పాల్గొన్న వివేకానంద ఎన్ఎస్ఎస్ వాలంటీర్



కరీంనగర్, జూన్ 09(వాయిస్ టుడే): స్థానిక వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాలలో బీఎస్సీ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గట్టు జీవా ఏంజెల్ ఈనెల 4, 5,6 తేదీలలో ఎనిపోయా యూనివర్సిటీ మంగుళూరు, కర్ణాటక రాష్ట్రంలో జరిగిన గ్లోబల్ యూత్ సమ్మిట్ - 2025 లో పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ శాతవాహన విశ్వవిద్యాలయ పరిధిలోని అన్ని కళాశాల నుండి ఎన్ఎస్-ఎస్ తరఫున గ్లోబల్ సమ్మిట్ లో పాల్గొన్న ఏకైక విద్యార్థిని మా కళాశాల నుండి కావడం ఎంతో గర్వకారణం అన్నారు. 18 దేశాల నుండి వివిధ యూనివర్సిటీల నుండి 500 వాలంటీర్లు హాజరుకాగా అందులో మా విద్యార్థిని పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని జీవా ఏంజెల్ ను కళాశాల కరస్పాండెంట్ వి. ఆగంరావు ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్. శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్, బైరం మహేశ్, ఏ సి ఓ బి. సంపత్ కుమార్ , ఏవో బి. శ్రవణ్ కుమార్ వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

# లేనోళ్లకే ఇందిరమ్మ ఇండ్లు...!
## ఉన్నోళ్లకు ఇచ్చే ప్రసక్తే లేదు
### మంత్రి పొంగులేటి



ఖమ్మం, జూన్ 9 ( వాయిస్ టుడే) : ఇందిరమ్మ ఇండ్లు లేనోళ్లకే ఇస్తామని... ఉన్నోళ్లు ఆశించినా వాళ్లకు ఎట్టి పరిస్థితుల్లో ఇచ్చే ప్రసక్తే లేదని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లి, తెల్దారుపల్లి, పోలేపల్లి ప్రాంతాల్లో బీటీ, సీసీ రోడ్లకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రజలు ఏరికోరి తెచ్చుకున్న ఇందిరమ్మ ప్రభుత్వానికి ఏడాదిన్నర పూర్తి కావొస్తుందని తెలిపారు. ఈ ఏడాదిన్నర కాలంలో మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, రైతు భరోసా, సన్నాలకు బోనస్, రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్నబియ్యం ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రజల దరి చేర్చామని పేర్కొన్నారు. ఇంకా అమలు చేయాల్సిన హామీలు కొన్ని ఉన్నాయని వాటన్నింటిని కూడా ఒక్కరోజు ఆలస్యమైనా అమలు చేస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్లే సంక్షేమ పథకాలు ప్రజల దరిచేర్చడంలో కాస్త ఆలస్యమవుతుందని తెలిపారు. తొలి విడతలో ఇందిరమ్మ ఇండ్లను పేదవాళ్లలో బహుపేదవాళ్లకు ఇవ్వడం జరిగిందన్నారు. రెండు, మూడు, నాలుగు విడతలు కూడా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని తెలిపారు. ఇప్పుడు ఇళ్లు రాలేదని బాధపడొద్దని రాబోయే విడతల్లో వారికి ఖచ్చితంగా ఇచ్చే బాధ్యత తనదని పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో వచ్చే ఎన్నిక ఏదైనా కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసే వారికి ప్రజల ఆశీస్సులు అందించాలని కోరారు.లి



# గౌడ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ వేడుక
## రాష్ట్ర స్థాయి నేతలకు ఘన స్వాగతం

కూసుమంచి జూన్ 9 వాయిస్ టుడే : గౌడ్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్ గౌడ్, తెలంగాణ రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర సమాచార, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి లను గౌరవప్రదంగా స్వాగతించారు. ప్రారంభోత్సవానంతరం, ఈ ముగ్గురు ప్రముఖులను కూసుమంచి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో గౌప్యంగా కలుసుకున్న గోపా గౌరవాధ్యక్షులు కేసగాని రాజశేఖర్ గౌడ్, జిల్లా గౌడ్ సంఘం ప్రముఖ నాయకుడు, మంత్రి అనుచరుడు వట్టికూటి సైదులు గౌడ్ వారిని శాలువాతో సత్కరించి తమ గౌరవాన్ని చాటారు.ఈ సందర్భంగా, గౌడ్ సంఘ అభివృద్ధికి నాయకులు అందిస్తున్న సహకారాన్ని ప్రశంసించారు. కమ్యూనిటీ హాల్ గౌడ్ సమాజానికి ఒక పెద్ద మైలురాయిగా నిలుస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రాంతీయ నాయకులు, యువత పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# జాతీయ బీసీ సంక్షేమ సంఘం
## 1వ వార్డ్ అధ్యక్షుడు నియామకం

హుజూర్ నగర్ జూన్09( వాయిస్ టుడే ప్రతినిధి) జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్ నగర్ పట్టణంలోని 1వ వార్డు అధ్యక్షుడిగా ఎస్ కె హనీఫ్ ను నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాసరావు పట్టణంలోని బీసీ భవన్ లో సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలు సామాజికంగా చైతన్యవంతం కావాలని ,కేంద్ర , రాష్ట్ర,ప్రభుత్వాల నుండి బీసీలకు అందవలసిన పథకాలను గ్రామ, వార్డుల వారిగా బీసీలను చైతన్యపరిచే కార్యక్రమంలో భాగంగా వార్డు కమిటీలు నిర్మాణాలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ప్రభుత్వాల నుండి జనాభా ప్రాతిపదికన న్యాయమైన బీసీల వాటా సాధించేందుకు బీసీ నాయకత్వం పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, మగ్రిగూడెం గ్రామ అధ్యక్షులు కడియాల అశోక్ , వార్డ్ అధ్యక్షులు బండి నాగేశ్వరరావు, కొత్తూరి బ్రహ్మాచారి, శెట్టి శ్రీనివాస్, రావినూతల ఇందిరమ్మ, వట్టికూటి శ్రీనివాస్, గంజి శివ, ఉప్పతల లక్ష్మణ్, కర్నే కృష్ణ, కీతా సుధాకర్, కొట్టు శేఖర్, ఓరుగంటి మధు, జక్కుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రధాని మోదీ , కేంద్ర మంత్రి బండి సంజయ్‌ల సక్సెస్ ఫుల్ వన్ ఇయర్ పై బిజెపి శ్రేణుల సంబరాలు

**ప్రధాని నరేంద్ర మోదీ 3.0 పాలనలో దేశ ఖ్యాతి పెరిగింది.**

**కరీంనగర్ పార్లమెంట్ ముఖచిత్రాన్ని మార్చడానికి కేంద్రమంత్రి బండి సంజయ్ ఎనలేని కృషి.**

**బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి.**



కరీంనగర్, జూన్ 09(వాయిస్ టుడే): ప్రధాని మోడీ ,కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ లు పదవి బాధ్యతలు చేపట్టి విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్లోని తెలంగాణ చౌక్ లో సంబరాలు చేపట్టారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి ,కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 3.0 ప్రభుత్వానికి నేటితో ఏడాది పూర్తయిందని,గత ఏడాది జూన్ 9న మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణస్వీకారం చేశారని తెలిపారు. 11 ఏళ్ల ప్రధాని మోదీ పాలన విజయవంతంగా సాగిందనన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ , సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ అనే సూత్రంతో మోడీ ప్రభుత్వం అద్భుతాలను చేసిందన్నారు. మోడీ ప్రభుత్వం నిర్ణయాలతో దేశానికి ప్రపంచంలోనే ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందని, వరల్డ్ లో నాలుగోవ ఆర్థిక వ్యవస్థగా భారత్ ఆవిర్భవించిందని తెలిపారు. ప్రధాని మోదీ ఏడాదిపాలనలో ఆపరేషన్ సింధూర్ , వర్క్ సంస్కరణల తో భారతదేశ ఖ్యాతి విశ్వంలోనే మార్మోగిపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మంచి పాలన , పరివర్తనే లక్ష్యంగా ముందు కొనసాగుతుందన్నారు. అలాగే కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ పార్లమెంట్ సర్వతో ముఖాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని , పార్లమెంటు ముఖచిత్రాన్ని మార్చడానికి నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. ఆ దిశలో వేలకోట్ల ప్రజలతో కరీంనగర్ పార్లమెంటు పరిధిలో పలు రకాల అభివృద్ధి పనులు కొనసాగుతున్నయన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద మండల , గ్రామాలలో అంతర్గత రహదారుల నిర్మాణాల కోసం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. వేలకోట్ల నిధులతో జాతీయ రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. బండి సంజయ్ కుమార్ కృషితో 33 కోట్ల నిధులతో రైల్వే అభివృద్ధి, కరీంనగర్, ఉప్పల్ ఆర్ఓబి పనులు విజయవంతంగాకొనసాగుతున్నాయన్నారు .న్యాయ కళాశాల కు అనుమతులు ఇప్పించారని , ఉమ్మడి జిల్లా పరిధిలో సైనిక్ స్కూల్ , ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు కోసం, కరీంనగర్ పట్టణంలోని డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం కోసం మంత్రి బండి సంజయ్ కృషి చేస్తున్నారని తెలిపారు.అలాగే పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులకు అత్యాధునిక పరికరాలు అందించారని తెలిపారు. వేములవాడ, కొండగట్టు పుణ్యక్షేత్రాల డెవలప్మెంట్ కోసం, టూరిజం అభివృద్ధి కోసం కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఎనలేని కృషి చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణ రావు , జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి ,ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు , కళ్లెం వాసుదేవ రెడ్డి , రంగు భాస్కరాచారి ,పార్లమెంటు కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు , పుప్పాల రఘు , దండు కొమురయ్య , నాంపల్లి శ్రీనివాస్, ఏ న్నం ప్రకాష్, కటకం లోకేష్, బండ రమణారెడ్డి, దుబాల శ్రీనివాస్, వంగల పవన్, కో లగని శ్రీనివాస్, లడ్డు ముందడ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయ శ్రీ, కరీంనగర్ పట్టణ జోన్ ల అధ్యక్షులు, మండల అధ్యక్షులు , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తెలంగాణ భాష సంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో కోలాటం, జడ కొప్పు చెక్కభజన శిక్షణ శిబిరం

## శిక్షణ శిబిరం రేపటితో ముగింపు: శిక్షణ గురువు ముక్క రమేష్

వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/రాజన్న సిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామంలో తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ సౌజన్యంతో అందే మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో కోలాటం, చెక్కభజన గురువు ముక్క రమేష్ ఆధ్వర్యంలో అంతరించిపోతున్న కలలను కాపాడుకునేందుకు గత 20 రోజుల నుండి శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం శిక్షణ ఇస్తున్నట్లు గురువు ముక్క రమేష్ తెలిపారు. ఈ శిక్షణకు 20 నుండి 40 మంది పిల్లలు హాజరవుతున్నట్లు రమేష్ తెలిపారు. కోలాటం జడ కొప్పు, చెక్కభజన శిక్షణ శిబిరం సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు ముగుస్తుందని ముక్క రమేష్ తెలిపారు. ముగింపు కార్యక్రమానికి తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, అంతే మ్యూజిక్ అకాడమీ చైర్మన్ అందే భాస్కర్ హాజరవుతున్నట్టు ముక్క రమేష్ తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య
## ఎంఈఓ ఆరెపల్లి రాజయ్య

సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా జూన్–09వాయిస్ టుడే: ప్రభుత్వ పాఠశాల లో నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య అన్నారు. సోమవారం బడిబాట కార్యక్రమంలో భాగంగా కనుకుల గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించారని , ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు డిజిటల్ విద్యా బోధన ,ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ ఉదయం రాగి జావా అందించి మధ్యాహ్నం సన్న బియ్యంతో కూడిన రుచికరమైన భోజనం అందిస్తున్నామని, ప్రతినెల మూడో శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల ప్రగతి పై సమీక్ష ఉంటుందన్నారు. ప్రైవేటుకు దీటుగా విద్యాబోధన జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలని వివరించారు.పాఠశాల ప్రారంభం రోజునే రెండు జతల యూనిఫార్మ్ ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ లు అందజేస్తామని తెలిపారు.పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల, హాజరు శాతం కలిగివున్న విద్యార్థుల ను సన్మానించారు.పది లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందించారు. పాఠశాల శ్రేయోభిలాషులు మారుపాక నర్సయ్య చేతుల మీదుగా బడిబాట కరపత్రాలను ఆవిష్కరించి. బడిబాట ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి హెచ్ ఎస్ కనుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం, గ్రామపంచాయతీ సెక్రటరీ రాధా మాజీ సర్పంచ్ పోలు అంజయ్య మాజీ ఎంపీటీసీ మీస సత్యనారాయణ ప్రజా ప్రతినిధులు , అంగన్వాడి కార్యకర్తలు ఆశ వర్కర్లు , స్వశక్తి సంఘాల మహిళలు గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు..

# అల్మాస్పర్ గ్రామంలో బడిబాటలో పాల్గొన్న ఉపాధ్యాయులు మరియు పంచాయతీ సిబ్బంది




వాయిస్ టుడే ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట/ రాజన్న సిరిసిల్ల జిల్లా: ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి సిబ్బంది, గ్రామపంచాయతీ సెక్రటరీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీం సభ్యులు ఈరోజు అల్మాస్పూర్ గ్రామంలో ఇంటింటి సర్వేలో పాల్గొని బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యాబోధన జరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వర్క్ షీట్ బుక్కులు ఉదయం రాగిజావ, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం, వారానికి మూడు కోడిగుడ్లు, స్కాలర్షిప్ సౌకర్యం, %ూ×% ఆధారిత కంప్యూటర్ బోధన వంటి కార్యక్రమాలపై గ్రామస్తులకు మరియు తల్లిదండ్రులకు అవగాహన కలిగేలా ప్రచారం చేస్తూ బడీడు పిల్లలను గుర్తించి పాఠశాలలో నమోదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకాంత్, సౌజన్య,రాజు, నదియా, లాస్య, పంచాయతీ సెక్రెటరీ సంజీవ్ గారు, అంగన్వాడి కార్యకర్తలు కిరణ్మయి, వాణి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 9: మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అలీంకో వారి సౌజన్యంతో సామాజిక అధికారిత శివిర్ దివ్యాంగుల సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం తెలంగాణ స్కూల్ పాత కొత్తగూడెం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత లేనినా అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ దివ్యాంగులు వారి తెలివితేటలతో, వారి సామర్థ్యాన్ని బట్టి పనులు చేసుకొని అన్ని రంగాలలో రాణించాలని, వారి దినచర్యలో భాగంగా ఈ సహాయ ఉపకరణాలు ఎంతో ఉపయోగపడతాయని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించాలని అన్నారు. గత అక్టోబర్ నెలలో జిల్లాలోని గుండాల, భద్రాచలం, అశ్వరావుపేట, ఐ.డి.ఓ.సి. పాల్వంచ ప్రదేశాలలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల ఎంపిక శిబిరము నిర్వహించడం జరిగింది. ఎంపికైన 440 మంది దివ్యాంగులకు 1057 సహాయ ఉపకరణాలు(విలువ 1.11 కోట్లు) పంపిణీ చేయడం జరిగింది. లబ్ధిదారులకు బ్యాటరీ ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, సిపి చైర్స్, చంక కర్రలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ సీఈవో బి.నాగ లక్ష్మి , డిఎంహెచ్వో భాస్కర్ నాయక్, సిడిపిఓ పద్మశ్రీ, ఐ.ఈ.డి శ్రీరామ్, టి.వి.పి.ఎస్. అధ్యక్షుడు సతీష్, డి.సి.పి.ఓ.హరి కుమారి, సఖి అడ్మిన్ శుభ శ్రీ, హబ్ కోఆర్డినేటర్ రూప, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ సందీప్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది వరప్రసాద్, నరేష్, ప్రవీణ్, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.


# ప్రజా అవసరాలను ఎజెండాగా, చట్టాలుగా మార్చి పాలన చేస్తున్నాం: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**రాబోయే సంవత్సర కాలానికి గౌడ సంఘ కమ్యూనిటీ భవనం పూర్తి చేయాలి**

**దేశానికి ఆదర్శంగా నిలిచేలా కుల సర్వే నిర్వహణ**

**గౌడ సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సీఎం, రాష్ట్ర మంత్రులు పొన్నం,పొంగులేటి**

**మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన కేసగాని, వట్టికూటి**



ఖమ్మం జిల్లా జూన్ 9 వాయిస్ టుడే : ప్రజా అవసరాలను ఎజెండాగా, చట్టాలుగా మార్చి పాలన చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి రఘునాథపాలెంలో నిర్మించనున్న గౌడ సంఘ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఏర్పాటు చేసిన సభలో పాల్గొనీ జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ గతంలోని పెద్దలు ముందు చూపుతో రాష్ట్ర నలు వైపులా నుంచి వచ్చే పేద విద్యార్థుల కోసం హైదరాబాద్ హిమాయత్ నగర్ లో కట్టిన గౌడ హాస్టల్ అనేక మంది మేధావులను తయారు చేసిందని అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో అటువంటి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని ఇది భవిష్యత్తు తరాలకు చాలా ఉపయోగ పడుతుందని అన్నారు. సర్వాయి పాపన్న గౌడ్ వరంగల్ కు 40 కిలో మీటర్ల దూరంలో ఉన్న చిన్న ఊరిలో సామాన్య కుటుంబంలో పుట్టి సమాజాన్ని ప్రభావితం చేసి రాజుగా పాపన్న గౌడ్ ఎదిగారని, గోల్కొండ కోటను కొల్లగొట్టి రాజుగా పాలించగలనని స్ఫూర్తిని అందించారని తెలిపారు. బ్రిటిష్ చరిత్ర కారుడు సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను మనందరికి అందించారని తెలిపారు. నేడు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం పాలన సాగుతుందని, ప్రజల అవసరాలను ఎజెండాగా, చట్టాలుగా మార్చి పాలన కొనసాగిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

రాష్ట్రంలో ఉన్న వనరులు, సంపద అత్యంత వెనుకబడిన వర్గాల ప్రజలకు దామాషా పద్ధతిలో అందించాలని రాహుల్ గాంధీ ఆలోచన మేరకు మన తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రారంభించి, చిన్న పొరపాటు కూడా జరగకుండా కుల సర్వే అతి తక్కువ సమయంలో విజయవంతంగా పూర్తి చేశామని అన్నారు. రాష్ట్రంలో శాస్త్రీయ బద్ధంగా సర్వే చేసి శాసనసభ ద్వారా బలహీన వర్గాల ప్రజలకు స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేసి కేంద్రానికి పంపించామని అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో చివరికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ కూడా చేస్తామని ప్రకటించాల్సిన పరిస్థితి తెలంగాణ ప్రభుత్వం తీసుకొని వచ్చిందని అన్నారు.

వనరులు దామాషా పద్ధతిలో పంచే పద్ధతి భవిష్యత్తులో బడ్జెట్లో కేటాయిస్తామని, కేటాయించిన నిధులను నిష్పక్షపాతంగా ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. సంవత్సర కాలంలో గౌడ కులస్తుల కమ్యూనిటీ భవన నిర్మాణంతో పాటు కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.

కార్యక్రమంలో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో నేడు గౌడ సంఘ కమ్యూనిటీ భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాకు సంబంధించిన లోక్ సభ, రాజ్యసభ సభ్యులు, మంత్రులు పొంగులేటి, తుమ్మల చెరో 50 లక్షల రూపాయలు, ఉప ముఖ్యమంత్రి కోటి రూపాయలు గౌడ కమ్యూనిటీ భవనానికి మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. గతంలో పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు గౌడ హాస్టల్ 6 కోట్ల రూపాయలతో నిర్మించామని, యాదగిరిగుట్ట దగ్గర 60 గదులతో గౌడ భవన్ ట్రస్ట్ నిర్మించిందని తెలిపారు. వేములవాడ ఆలయ సమీపంలో 45 రూములతో సత్రం నిర్మిస్తున్నామని, జోగులాంబ, కొమురవెల్లి ఆలయాల వద్ద స్థల సేకరణ జరుగుతుందని మంత్రి తెలిపారు. భద్రాచలం ఆలయం వద్ద కూడా గౌడ సత్రం నిర్మించేందుకు సహకరించాలని కోరారు.

కులవృత్తిని కాపాడుకోవడంతో పాటు పిల్లలను చదువు వైపు కూడా ప్రోత్సహించాలని, విద్య తోటే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. తాటి చెట్లు ఎక్కేవారి ప్రాణాల రక్షణ కల్పించేందుకు కాటమయ్య రక్షక కిట్ లనుపంపిణీ చేశామని మంత్రి గుర్తు చేశారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఆదాయం సమకూర్చే తాటి, ఈత, ఖర్జూర మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రస్తుత సీజన్ లో 40 లక్షల ఈత మొక్కలు,5 లక్షల తాటి మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నాయని వీటిని ప్రతి ఊరిలో ప్రభుత్వ స్థలంలో కాలువల వెంబడి పెద్ద ఎత్తున నాటాలని, నాటిన ప్రతి మొక్క సంరక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సామాజిక న్యాయం కల్పించే దిశగా ప్రజా పాలన జరుగుతుందని అన్నారు. కుల గణన జరిగిన తర్వాత మంత్రివర్గ విస్తరణ లో వెనుకబడిన వర్గాల వారికి అవకాశం దక్కిందని మంత్రి తెలిపారు. మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గౌడ కమ్యూనిటీ భవన నిర్మాణం కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. గౌడ కమ్యూనిటీ భవనానికి పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు 10 లక్షలు ఇస్తానని మాట ఇచ్చానని, ఇప్పుడు ఐదు రెట్లు ఇవ్వమని కోరారని, తప్పకుండా అవసరమైతే అధికంగా కూడా తన తరఫున కేటాయించి పూర్తి చేసే బాధ్యత తీసుకుంటున్నట్లు మంత్రి ప్రకటించారు. ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మనం పుట్టిన కులాన్ని గౌరవించుకొంటు, ఇతర కులాలను ఎప్పుడు కించపరిచే విధంగా ప్రవర్తించడానికి వీలు లేదని అన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే గౌడ సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నేడు నాంది పలకడం సంతోషంగా ఉందని అన్నారు. హైదరాబాద్ లో ఉన్న కొన్ని ఫంక్షన్ హాల్ లో వేడుకలు చూస్తే ఆశ్చర్యంగా ఉంటుందని, కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి వివాహ వేడుకలు జరుపుతున్నారని, పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వివాహం వంటి శుభకార్యాలు నిర్వహించుకునేందుకు వేదికగా ఉండేలా కమ్యూనిటీ హాల్స్ రాబోయే తరాలకు ఉపయోగ పడుతుందని అన్నారు. హిమాయత్ నగర్ లో ఉన్న గౌడ సంఘ భవనం నిర్మిస్తే నేడు మనకు ఉపయోగ పడుతుందని, అదేవిధంగా మనం నిర్మించే భవనం భవిష్యత్తు తరాలకు ఉపయోగ పడాలని అన్నారు. కులవృత్తులు అంతరించి పోకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. గౌడ వృత్తి చాలా కఠినమైన వృత్తి అని, ప్రతి రోజు సాహసోపేతంగా కుల వృత్తి నిర్వహిస్తారని తెలిపారు.

మైక్రో సాఫ్ట్ సంచాలకులతో చర్చసందర్భంగా ఆయన ఇప్పటికీ వడ్రంగి పని చేస్తున్నారని తెలుసుకున్నానని, మనం ఉన్నత చదువులు చదివినప్పటికీ కులవృత్తిని నిర్లక్ష్యం చేయాల్సిన అవసరం లేదని అన్నారు. ఎంతమంది జనాభా ఉంటే అంత ఫలాలు అందాలనే రాహుల్ గాంధీ నినాదం మేరకు రాష్ట్రంలో కుల సర్వే పరిపూర్ణంగా నిర్వహించామని అన్నారు. శాస్త్రీయ బద్దంగా ఎక్కడా లొసుగులు లేకుండా కుల సర్వే చేశామని అన్నారు . మన కుల సర్వే దేశానికి ఆదర్శంగా నిలిచిందని చివరికి ప్రధానమంత్రి కూడా ముందుకు వచ్చి కులగననను చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. బీసీలు రాజకీయంగా ఎదిగేందుకు 42 శాతం రిజర్వేషన్ కల్పించామని అన్నారు. గత పాలకులు పేదల సంక్షేమం విస్మరించారని, ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, వెనుకబడిన కులాలను అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవాలని లక్ష్యంతో పాలన సాగిస్తున్నామని అన్నారు. రాబోయే సంవత్సరం నాటికి గౌడ కులస్తులు కమ్యూనిటీ భవనం నిర్మాణం పూర్తిచేసే బాధ్యత డిప్యూటీ ముఖ్యమంత్రి, ఖమ్మం జిల్లా మంత్రులపై ఉంటుందని అన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ బీసీ వర్గాలకు పాలనలో సముచిత స్థానం కల్పించామని అన్నారు. రాబోయే రోజులలో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో నూతన చట్టం ప్రవేశ పెట్టామని అన్నారు. గౌడ సోదరులకు కల్లు తీసే సమయంలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు కాటమయ్య రక్షక కిట్లను పంపిణీ చేశామని అన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ, గౌడ సంఘం సొసైటీలను తమ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేశామని అన్నారు. రాజకీయంగా బీసీలు ఎదిగేందుకు ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పించిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపా గౌరవ అధ్యక్షులు కేసగాని రాజశేఖర్ గౌడ్,జిల్లా గౌడ సంఘం పొంగులేటి ప్రధాన అనుచరుడు వట్టికూటి సైదులు గౌడ్,తెలంగాణ రాష్ట్ర హ్యాండిక్రాఫ్ట్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కెజీబీవీ వంటకాల శిక్షణా శిబిరం

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-09 వాయిస్ టుడే: సుల్తానాబాద్ కెజీబీవీలో వంటకాలను మరింత రుచికరంగా పరిశుభ్రంగా తయారు చేయడం కోసం ప్రత్యేక శిక్షణా శిబిరం నిర్వహించబడింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జి సి డి ఓ కావిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు మంచి ఆరోగ్యాన్ని అందించాలంటే శుభ్రతతో పాటు పోషకాహారానికి ప్రాముఖ్యతనివ్వాలన్నారు.ఈ శిక్షణలో కొత్త మెనూ వివరంగా తెలియజేశారు. తగిన పరిమాణాలు, తయారీ పద్ధతులు ప్రాక్టికల్‌గా చూపించబడిన ఈ శిబిరంలో వంట స్వయంగా వండడం జరిగింది. ఈ సందర్భంగా గుడ్డు బుజ్జి వడ, బొండా, పకోడీ వంటి స్నాక్స్, అలాగే కందగడ్డ, చామగడ్డ కూరలు, గుడ్డు టమోటా వంటి కొత్త రుచుల పరిచయం ఈ శిక్షణా శిబిరం ద్వారా వంటకాలలో కొత్త ఉత్సాహం నెలకొంది. విద్యార్థులకు ఆరోగ్యకరమైన రుచికరమైన భోజనాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది..



## గడ్డం వివేక్ కు మంత్రి పదవి ఇవ్వడం పట్ల హర్షం



**మాల సామాజిక వర్గానికి కేబినెట్లో సముచిత స్థానం**

**హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు**

హుజూర్ నగర్ జూన్ 09 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర మంత్రిగా గడ్డం వివేక్ కు క్యాబినెట్లో స్థానం కల్పించడం పట్ల హుజూర్ నగర్ నియోజకవర్గ మాల మహానాడు అధ్యక్షుడు దగ్గుపాటి బాబురావు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలో మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గడ్డం వివేక్ కు అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా దగ్గుపాటి బాబురావు మాట్లాడుతూ మాల సామాజిక వర్గానికి క్యాబినెట్లో చోటు దక్కడం శుభ పరిణామం అన్నారు. గడ్డం వివేక్ కు మంత్రి పదవి రావడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మరియు తోటి మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.గడ్డం వివేక్ రాష్ట్ర మంత్రిగాఆ పదవికే వన్నె తెచ్చేలా సమర్థవంతంగా నిర్వహించి,పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షుడు పోతుల జ్ఞానయ్య, రాష్ట్ర కార్యదర్శిలు ఇట్టి మల్ల బెంజిమెన్,ఇట్టి మల్ల శ్రీనివాస్, జిల్లా కో కన్వీనర్ గొట్టుముక్కల రాములు,రాష్ట్ర కార్యదర్శి సప్పిడి సావిత్రి,జిల్లా నాయకులు కోల్లపూడి దయాకర్, దాసరి పున్నయ్య, మండల అధ్యక్షుడు కమల రాజా,మాజీ కౌన్సిలర్ కంకణాల పుల్లయ్య,కోల్లపూడి కళ్యాణ్,పాశం నరసింహారావు, కోల్లపూడి ప్రవీణ్, కోల్లపూడి కమలాకర్,దగ్గుపాటి పెంటయ్య,రంజిత్ దశరథ్ పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్వాడి బాటను విజయవంతం చేయాలి

**జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనీనా**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూన్ 9 : ఈనెల 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు జరగబోయే "అమ్మ మాట అంగనవాడి బాట" కార్యక్రమంలో అంగనవాడి టీచర్ల నుండి సిడిపిఓల వరకు క్షేత్రస్థాయిలో భాగస్వాములై విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేని సోమవారం క్షేత్రస్థాయి సిబ్బందితో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో పేర్కొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనినా మాట్లాడుతూ ముందుగా అంగన్వాడి కేంద్రాలను అహలోదకరమైన వాతావరణంలో ఉండే విధంగా చూసుకొని పెరటి తోటలు పచ్చదనంపై శ్రద్ధ పెట్టి మొదటి రోజు వచ్చే పిల్లల తల్లితండ్రులతో అంగన్వాడి కేంద్రాలలో సెల్ఫీ పాయింట్ ఏర్పాటు చేసుకొని ఫోటో దిగే విధంగా చర్యలు తీసుకోని, కార్పొరేట్ విద్యాసంస్థలకు అతీతంగా విద్యా బోధన అందిస్తున్న విధానం పై తల్లితండ్రులకు అవగాహన కల్పిస్తూ, అంగన్వాడి కేంద్రాల శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని కోరారు.మూడు సంవత్సరాల పైబడిన పిల్లలను చేర్పించే విధంగా గ్రామ మరియు పట్టణ స్థాయిలో స్వయం సహాయక గ్రూప్ సభ్యులు పిల్లల తల్లితండ్రులచే అవగాహన ర్యాలీలు నిర్వహించాలని, తదుపరి "స్వచ్ అంగనవాడి"లో భాగంగాలి అంగన్వాడి కేంద్రాలను శుభ్రపరచుకొని అంగన్వాడి కేంద్రానికి వచ్చే చిన్నారులకు పోషక విలు అంగనవాడి కేంద్రాలలో పోషణ వాటికలు ఏర్పాటు చేసి అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలకు, గర్భిణీలకు, బాలింతలకు పోషకాహార విలువలు పెంపొందించే విధంగా అవగాహన కల్పించాలని, అంగనవాడి కేంద్రాలలో బోధిస్తున్న పూర్వ ప్రాథమిక విద్యపై తల్లితండ్రులకు వివరిస్తూ అదేవిధంగా క్రీడా నైపుణ్యతతో కూడిన విద్యను ఏ విధంగా అనుసరించాలో తెలియపరచాల్సిన మెటీరియల్ను అంగన్వాడి కేంద్రాలలో ఉండే విధంగా చూసుకుంటూ, గ్రామా పట్టణాలలో ఉన్న ప్రతి ఒక్క అంగనవాడి కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి అట్టి కార్యక్రమానికి పిల్లల యొక్క తల్లితండ్రులు హాజరయ్యే విధంగా చూసుకోవాలని ఈ యొక్క సామూహిక అక్షరాభ్యాసానికి ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించే విధంగా చొరవ తీసుకోవాలని కోరారు. అంగన్వాడి కేంద్రాలలో పిల్లలు ఎవరైతే శారీరకంగా దృఢంగా ఉండి క్రమం తప్పకుండా హాజరవుతూ విద్యాభ్యాసంలో ముందంజలో ఉన్న తల్లితండ్రులకు ప్రోత్సాహక బహుమతులు అందజేయాలని, అంగన్వాడి కేంద్రాలలో మౌలిక సదుపాయాలు అయినటువంటి విద్యుత్ సరఫరా నీటి సరఫరా, ప్రీ స్కూల్ కిట్, ఇప్పటికే సిద్ధంగా ఉంచామని, త్రుచా తప్పకుండా అంగన్వాడి కేంద్రాలలో పిల్లల ఎత్తు బరువులు క్రమం తప్పకుండా చూస్తూ వారి యొక్క ఆరోగ్య స్థితిగతులు పై తల్లితండ్రులకు వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం



ప్రవేశపెట్టిన అప్లికేషన్లలో నమోదు చేస్తూ పోషణ లోపం లేకుండా చూసే బాధ్యత ప్రతి ఒక్క అంగన్వాడి టీచర్ పై ఉందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ అమృతం" పథకం రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా మనలి జిల్లాలో లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని ఎవరైతే అంగన్వాడి కేంద్రాలలో 14 నుండి 18 సంవత్సరాల మధ్య నమోదైనటువంటి కిశోర బాలికలకు క్రమం తప్పకుండా అందజేస్తూ రక్తహీనత రహిత తెలంగాణ కోసం పాటుపడాలని కోరారు. గర్భిణీలు బాలింతలు చిన్నారులకు అంగనవాడి కేంద్రాలు అందించే పౌష్టికాహారం విలువలు తెలియజేస్తూ అంగన్వాడీ కేంద్రాలలోని వాటిని వినియోగించుకోవడం వల్ల కలిగే లాభాలు తెలియజేస్తూ, విధిగా కిశోర బాలికలకు అనేమియా బారిన పడకుండా వైద్య సిబ్బంది సహకారంతో రక్త పరీక్షలు నిర్వహించాలని రాష్ట్రంలోనే అత్యధిక ప్రాజెక్టులు కలిగిన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కావున అత్యధికంగా మూడు సంవత్సరాల పైబడిన చిన్నారులందరూ అంగన్వాడి కేంద్రాలు హాజరై విధంగా చొరవ తీసుకొని ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు

అదేవిధంగా రేపు అనగా 10వ తేదీ నుండి 17వ తేదీ వరకు అంగనవాడి కేంద్రాలలో నిర్వహించాల్సిన కార్యక్రమ వివరాలు వెల్లడించడం జరిగింది. మొదటి రోజున అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లలు మరియు తల్లితండ్రులు సెల్ఫీలు తీసుకునే విధంగా చొరవ తీసుకోవాలని, అంగనవాడి కేంద్ర పరిసరాలలో ఇంకుడు గుంతలతో పాటు పోషణ వాటికలు ఏర్పాటు చేయటం, గ్రామ పట్టణ స్థాయిలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు పిల్లల తల్లితండ్రులచే ర్యాలీ నిర్వహించడం, "స్వచ్ అంగనవాడి" లో భాగంగా అంగనవాడి కేంద్రం పరిశుభ్రంగా ఉంచుకొని మౌలిక సదుపాయాలు అన్ని కల్పించాలని, సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి పూర్వ ప్రాథమిక విద్య పై అవగాహన కల్పించడం, అంగన్వాడి కేంద్రాలలో బోధించే విద్యా విధానంపై తల్లిదండ్రుల అవగాహన కల్పించడం మన

# అభివృద్ధి పథంలో సుల్తానాబాద్ మండలం



## దివ్యాంగులకు అన్నదానం

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-09వాయిస్ టుడే: సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక పునరావాస వికలాంగుల కేంద్రం లో సోమవారం కీర్తిశేషులు వల్ల చంద్రమౌళి జ్ఞాపకార్థం వారి కుమారుడు పల్లా శ్రీనివాస్ నందిని కన్ఫెక్షనరీ యజమాని దివ్యాంగులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా పల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదాన గొప్పదని, ప్రతి ఒక్కరూ జ్ఞాపకార్థం మానసిక వికలాంగులకు అన్నదానం చేయాలన్నారు, ఈ కార్యక్రమం లో ఏపీఎం శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్టులు కొమురవెల్లి భాస్కర్, మంద శ్రీనివాస్ గౌడ్ , సామాజిక సేవకులు ఎలగందుల మల్లేశం , మియాపురం ఏకశిలా శ్రీనివాస్ పలువురు పాల్గొన్నారు..



## ఫిర్యాదుదారుడి వద్దకే న్యాయమూర్తి...

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జూన్9: పెరలిసిస్ తో బాధ పడుతున్న మహిళా ఫిర్యాదుదారు ఓపెన్ కోర్టు హాల్లోకి రాలేని పరిస్థితి తెలుసుకున్న న్యాయమూర్తే స్వయంగా బయటికి వచ్చి నిలబడి విచారణ చేసిన ఘటన సోమవారం మెటుపల్లి కోర్టులో జరిగింది. ఇబ్రహీంపట్నం పోలిసులు అందించిన సమాచారం ప్రకారం,ఈ నెల 14 న జరగనున్న లోక్ అదాలత్ లో భాగంగా రాజీ కేసుల విచారణ ప్రారంభం అయ్యింది. ఈ క్రమంలో ఇబ్రహీంపట్నం మండలం గోధుర్ గ్రామానికి చెందిన చల్ల రమక్క,అదే గ్రామానికి చెందిన చల్ల మల్లేష్,చల్ల శంకర్ లపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా,వారిద్దరిపై ఎస్సై సెక్షన్ 329(4),292,118(1) ల కింద యఫ్. ఐ. ఆర్.నెంబర్ 174/2024 నమోదు చేసి మెట్ పల్లి కోర్టుకి ఛార్జిషీట్ పంపించారు. అనంతరం కోర్టు అట్టి కేసుకి క్యాలండర్ కేసు నెంబర్ 549/2024 కేటాయించి నిందితులకు అప్పియరెన్స్ నోటీసులు పంపించగా,నిందితులు మరియు పిర్యాదుదారు కలసి కేసు రాజీ చేసుకుని సోమవారం కోర్టుకి వచ్చారు. పిర్యాదు దారు పేరాలసిస్ తో బాధ పడుతూ కోర్టు హాల్ లోకి రాలేని పరిస్థితి తెలుసుకున్న మెటుపల్లి జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ ఓపెన్ కోర్టులోని విచారణ కేసుల్ని పక్కన పెట్టి ఆటోలో వచ్చిన చల్ల రమక్క వద్ద వివరాలు నమోదు చేసుకుని మల్లేష్,శంకర్ లపైన ఉన్న కేసుని కొట్టివేస్తున్నట్టు ప్రకటించారు. ఇక్కడ ఇబ్రహీంపట్నం పోలీస్ సిబ్బంది,కోర్టు సిబ్బంది ఉన్నారు.

## హుస్నాబాద్ గ్రంథాలయ భవనానికి 30 లక్షల నిధులు మంజూరు

**– మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన సిద్దిపేట జిల్లా గ్రంథాల చైర్మన్ క్రీడల లింగమూర్తి**

హుస్నాబాద్ జూన్ 9 : హుస్నాబాద్ పట్టణంలోని నూతనంగా నిర్వహిస్తున్న గ్రంథాలయ భవనానికి స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ నిధుల నుండి తెలంగాణ ప్రభుత్వం రూ.30 లక్షల నిధులు మంజూరు చేసినట్టు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హుస్నాబాద్ లో నూతనంగా నిర్వహిస్తున్న గ్రంథాలయ సంస్థకు నిధులు మంజూరైనందున అసంపూర్తిగా ఉన్న పనులను ప్రారంభిస్తామని తెలిపారు. చాలా రోజుల నుండి నిధులు లేక పనులు ఆగిపోయాయని తొందరలోనే గ్రంథాలయాన్ని పూర్తి చేసి మంత్రి చేతుల మీదుగా ప్రారంభిస్తామని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని అన్నారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ కి, జిల్లా కలెక్టర్ కి, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ం

## బాధిత కుటుంబానికి రూ.10 వేలు ఆర్థిక సాయం

**– చిన్నవంగర ఎంపిటిసి మెట్టు సౌజన్య నగేష్**



పెద్దవంగరబీ మండలంలోని చిన్నవంగర గ్రామానికి చెందిన వల్లపు ఆశోక్ (45) తొర్రూరు మండలంలోని చెర్లపాలెం గ్రామానికి పని నిమత్తం వెళ్లి గ్రామ శివారులో 11 కేవీ విద్యుత్ తీగలు తగిలి ప్రమాదవశాత్తు మృతి చెందాడు. సోమవారం దశదినం కార్యక్రమం సందర్భంగా గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మెట్టు సౌజన్య నగేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు రూ.10 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. మృతుడి కుటుంబానికి అండగా నిలిచి వారు సానుభూతిని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో వారి వెన్నంటి ఉంటామని భరోసా నిచ్చారు. కార్యక్రమంలో గరిగంటి నవీన్, దనుంజయ్, విష్ణు, సరసింహా, తదితరులు పాల్గొన్నారు.

---

**యాభై కోట్లతో పనులకు శ్రీకారం**

**పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం**

**జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్**



సుల్తానాబాద్,పెద్దపెల్లి జిల్లా జూన్-09 వాయిస్ టుడే: ప్రజా పాలన ప్రభుత్వంలో అభివృద్ధియే లక్ష్యంగా మండలాన్ని కోట్లాది రూపాయలతో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పరుగులు పెట్టిస్తున్నారని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. సోమవారం అన్నయ్య గౌడ్ నివాసంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఏర్పడి పదిహేడు నెలల తరుణంలో పెద్దపల్లి నియోజకవర్గంలోని సుల్తానాబాద్ మండలం తో పాటు మున్సిపాలిటీ లో అనేక రంగాలలో అభివృద్ధి పరుస్తున్నారని గతంలో పది సంవత్సరాలు పాలించిన బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మండలం పై సవతి తల్లి ప్రేమ చూపించిందని ఎక్కడ అభివృద్ధి అనేది జరగలేదని కేవలం పగడ్బాలు పలికేందుకే ఆ పార్టీ శ్రేణులు పనిచేశారని ప్రస్తుతం ఎమ్మెల్యే విజయ రమణారావు సారాధ్యంలో ప్రతి నిరుపేద అభివృద్ధి చెందాలని సంకల్పంతో ఇసుక, మట్టి అతి తక్కువ ధరలకు అందిస్తూ ప్రతి పథకాన్ని అర్హులైన పేదలకు అందించేందుకు కృషి చేస్తున్నారని ఇందిరమ్మ ఇల్లుకు ఉచితంగా ఇసుక మట్టి అందిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతులకు కటింగ్ లేని వడ్లు కొనుగోలు చేసింది పెద్దపల్లి నియోజకవర్గమేనని తెలంగాణ రాష్ట్రంలోనే ఆదర్శంగా కొనుగోలు చేపట్టామన్నారు. బోనస్ ను సైతం రైతులకు అందించామన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో సుల్తానాబాద్ ను పూర్తిగా నిర్లక్ష్యానికి గురి చేసిందని ఆరోపించారు. గత ప్రభుత్వం సుల్తానాబాద్ మండలంలోని ప్రతి కార్యాలయాన్ని తరలించుకు పోయారని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం ప్రతి కార్యాలయాన్ని సుల్తానాబాద్ కు తిరిగి విజయరమణారావు తీసుకువచ్చారని అన్నారు. ఐసీడీఎస్ కార్యాలయం తో పాటు ఆధార్ సెంటర్ మార్చురీ గది తీసుకురావడం జరిగిందని తిరిగి సుల్తానాబాద్ కు తెచ్చిన ఘనత ఎమ్మెల్యే దే అన్నారు. త్వరలోనే ఐసిడిఎస్ అధునాతన అంగుల తో ప్రారంభించేందుకు కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థులు గతంలో స్కాలర్షిప్ పొందేందుకు డిస్టెన్స్ సర్టిఫికెట్ కోసం నరకయాతన అనుభవించారని ప్రస్తుతం

డి ఈ కార్యాలయాన్ని సుల్తానాబాద్ లోనే నెలకొల్పామని పేర్కొన్నారు. ఆర్ అండ్ బి భవనాన్ని భ్రష్టు పట్టించారని తిరిగి దానిని ఆధునికరించి మహిళలకు కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు యూనిఫాంలో అందించే విధంగా కృషి చేశామన్నారు. గతంలో ఇసుక మట్టి దందా తో రోడ్లను ధ్వంసం చేయగా ప్రస్తుతం ఒక కోటి డెబ్బై లక్షల రూపాయలతో అంబేద్కర్ విగ్రహం నుండి గట్టేపల్లి రోడ్డు వరకు డబుల్ రోడ్డు గా ఆధునికరిస్తున్నామని పట్టణంలో బాలల సదన్ ఆశ్రమమాన్ని ఏర్పాటుకు ఒక కోటి యాభై లక్షలతో నిర్మాణం చేపట్టి ప్రారంభోత్సవానికి సిద్ధం చేశామన్నారు. గత ప్రభుత్వం లో ప్రజాప్రతినిధులు మంచినీటి పథకంలో ఒక కోటి ఇరవై లక్షల రూపాయలు బిల్లులు స్వాహా చేశారని ప్రస్తుతం సుల్తానాబాద్ లో పద్దెనిమిది కోట్లతో మంచినీటి పైపులైన్ నిర్మాణానికి కృషి చేస్తున్నామన్నారు. సహకార బ్యాంకు కు రెండున్నర కోట్ల రూపాయలతో భూమి కొనుగోలు చేసి నూతన భవనం నిర్మాణం చేపట్టి ఆధునికరించామన్నారు. ప్రధానమంత్రి సడక్ యోజన ద్వారా మూడున్నర కోట్లతో సుద్దాల వరకు బి టి రోడ్డు నిర్మాణం చేపట్టామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి శ్రీధర్ బాబు ఎంపీ వంశీకృష్ణ సహకారంతో సుల్తానాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికరించి నూతన లైన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. పట్టణంలో రోడ్డు డ్రైనేజీ నిర్మాణానికి ఐదు కోట్లు ప్రతిపాదనలు చేపట్టి పనులు చేపడుతున్నామని త్వరలో పద్నాలుగు కోట్ల రూపాయలతో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణానికి కృషి చేస్తున్నామని తెలిపారు. చిరు వ్యాపారుల కోసం పాత కాంప్లెక్స్ ను తొలగించి నూతన కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. అధునాతన సౌకర్యాలతో బస్టాండ్ ను ఆధునికరించేందుకు కృషి చేస్తున్నామని సుల్తానాబాద్ లో ఐటి టవర్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. పద్నాలుగు కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని త్వరలో సుల్తానాబాద్ ను అన్ని రంగులతో అభివృద్ధి పరిచేందుకు పెద్దపల్లి ఎమ్మెల్యే నిర్విరామ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, పార్టీ శ్రేణులు

దన్నాయక్ దామోదర్ రావు, మండల అధ్యక్షులు చిలుక సతీష్, పట్టణ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, అమిరి శెట్టి రాజలింగం, పన్నాల రాములు, ధనాయక్ శ్రీనివాసరావు, వలస నీలయ్య, మేకల పోచం, చింతల రాజు, మహామ్మద్ రఫీక్, అప్పల తిరుమల, మోబిన్, రవి, ఆఫీస్, విజయ్, సముద్రాల విష్ణు, దున్నపోతుల మధు, పోచన్న, లతో పాటు పలువురు పాల్గొన్నారు..

---



## మృతుడి కుటుంబానికి NMR సోషల్ మీడియా తరపున పదివేల ఆర్థిక సహాయం

**సహాయాన్ని అందజేసిన హుస్నాబాద్ నియోజకవర్గ NMR సోషల్ మీడియా ఇన్చార్జ్ జనవెని శ్రీనివాస్**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం (%ూ%) గ్రామంలో 15 ను రోజుల క్రితం పోలు హరీష్ ముదిరాజ్ అనారోగ్య సమస్యలతో మృతి చెందగా ఈ విషయాన్ని హుస్నాబాద్ %చీవీ=% సోషల్ మీడియా %ఇజూవీ% తెలుసుకొని మెదక్ కాంట్రిస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ కి తెలపగా నిరుపేద కుటుంబానికి చెందిన పోలు హరీష్ కుటుంబానికి నీలం మధు ముదిరాజ్ స్పందించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని పంపించడం జరిగింది. ఆ ఆర్థిక సహాయాన్ని హుస్నాబాద్ నియోజకవర్గం %చీవీ=% సోషల్ మీడియా ఇన్చార్జ్ జనవేని శ్రీనివాస్ ముదిరాజ్ హుస్నాబాద్ మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ దొంతర వేణి శ్రీనివాస్ ముదిరాజ్ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాన్ని ఆదుకున్న నీలం మధు ముదిరాజ్ కు ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో పోతారం ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సున్నపు రమేష్ ముదిరాజ్, సుంకరి ప్రదీప్ ముదిరాజ్, మహేష్ ముదిరాజ్, కేశవేణి రమేష్ ముదిరాజ్,మేడవేణి ఆంజనేయులు ముదిరాజ్, పినికాసి పరుశరాములు, సున్నపు నాగయ్య, గంగరవేణి వీరమల్లు, బోయిని శివ, ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు



## లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి

**ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ను హౌసింగ్ పీడీ ని కోరారు ....**

**సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్**

చేవెళ్ల... జూన్ 9(వాయిస్ టుడే)మొయినాబాద్ మండల కమిటీ ఆధ్వర్యంలో మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని అజీజ్ నగర్ రెవెన్యూలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని,రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లా కలెక్టర్ ని కలిసి కోరడం జరిగింది. కలెక్టర్ వెంటనే స్పందిస్తూ జిల్లా హౌసింగ్ అధికారి కి చెప్పడం జరిగింది. రంగారెడ్డి జిల్లా హౌసింగ్ పీడీ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం మొత్తం పూర్తి అయిందని, కేవలం మంచినీటి సదుపాయం విద్యుత్ సరఫరా మాత్రమే మిగిలాయని వాటికి కూడా జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి నిధులు కూడా మంజూరు చేశామని, టెండర్లు కూడా పిలిచామని 10,15 రోజులలో మంచినీటి సదుపాయం, విద్యుత్ సరఫరా కల్పించి డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు వెంటనే కేటాయిస్తామని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలపై సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ కి హౌసింగ్ పీడీ కి సిపిఎం నాయకులు అల్లి దేవేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గండిపేట్ మండల కార్యదర్శి డప్పు ప్రవీణ్ కుమార్, మహిళా నాయకురాలు అరుంధ, నాయకులు రవి సతీష్, రాజు, కమలమ్మ, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజపేట మండలంలో ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– రాజపేట మండలంలో ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు, కళ్యాణ లక్ష్మీ ,షాధి ముబారక్ చెక్కులను ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం లో కళ్యాణ లక్ష్మీ, ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పంపిణీ చేసారు. రాజపేట మండలంలో 193 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను, 275 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 19 న జరిగే మంద కృష్ణ మాదిగ ఆత్మీయ సన్మానాన్ని విజయవంతం చేయండి

**వి హెచ్ పి ఎస్ జాతీయ మహిళా కన్వీనర్ భవానీ చౌదరి, ప్రధాన కార్యదర్శి గడ్డం ఖాసిం**



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– ఉభయ తెలుగు రాష్ట్రాల వి హెచ్ పి ఎస్,ఎం ఆర్ పి ఎస్ ల ఆద్వర్యంలో ఈనెల 19 న హైదరాబాద్ లో జరిగే పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆత్మీయ సన్మానాన్ని విజయవంతం చేయాలని వి హెచ్ పి ఎస్ జాతీయ మహిళా కన్వీనర్ భవానీ చౌదరి, ప్రధాన కార్యదర్శి గడ్డం ఖాసింపిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఎస్ వి కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి హెచ్ పి ఎస్ ) జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మూడు దశాబ్దాల పాటు విరామం లేకుండా ఎస్సీ వర్గీకరణ కోసం, వికలాంగుల హక్కుల కోసం పోరాడుతున్న మంద కృష్ణ మాదిగ సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు తో సత్కరించడం వికలాంగులు చేసుకున్న పుణ్యం గా భావిస్తున్నామన్నారు. ఒకప్పుడు వికలాంగులు ఇంటికే పరిమితమై, ఎలాంటి ఆదరణ లేకుండా ఉండేవారని, వారిని ఐక్యం చేసి, ఉద్యమాలు చేసేటట్లు చేసిన మంద కృష్ణ మాదిగ కే దక్కుతుందని వారన్నారు. వికలాంగుల హక్కులు, ఆత్మగౌరవం, నెలకు నాలుగు వేల రూపాయల పెన్షన్ సౌకర్యం కొరకు కృషి చేసిన మంద కృష్ణ మాదిగ కు ఉభయ తెలుగు రాష్ట్రాల వికలాంగులు ఋణపడి ఉంటారని వారన్నారు. భవిష్యత్తులో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ కు మరిన్ని, గౌరవాలు పదవులు రావాలని ఆకాంక్షించారు. యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధరణికోట నర్సింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వి హెచ్ పి ఎస్ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి రజిత , మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ, జిల్లా ఇంచార్జీ అధ్యక్షులు బిర్రు మహేందర్, వి హెచ్ పి ఎస్ తెలంగాణ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుల్లమ్మ, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు జాగిల్లపురం అయిలయ్య, లాలయ్య,అధికార ప్రతినిధి సింగారం రమేష్,బిక్షపతి మాదిగ తదితరులు పాల్గొన్నారు.